https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

శనివారం | 01-03- 2025 సంపుటి: 15 , సంచిక: 331 నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada






## ఉపాధ్యాయుల తీర్పుపై ఉత్కంఠ

**ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకం**

**పంపిణీ డబ్బుపై ఆరా తీయిస్తోన్న అభ్యర్థులు**

**అభ్యర్థుల్లో సడలని విశ్వాసం**

**ఈనెల 3న కౌంటింగ్‌కు సన్నాహాలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి): పోటాపోటీగా సాగిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ కొనసాగుతోంది. భారీగా పోలింగ్ నమోదవడం, ప్రధాన అభ్యర్థుల నడుమ హోరాహోరీగా పోరు సాగడంతో ఉపాధ్యాయులు ఎవరికి పట్టంకట్టారనే అంశం ఆసక్తికరంగా మారింది. బహుముఖ పోటీ సాగిందనే ప్రచారంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో కోటా ఓటు ఎవరికీ దక్కకపోవచ్చని, ద్వితీయ ప్రాధాన్య ఓట్లే విజేతను నిర్ణయిస్తాయని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ నడుస్తోంది. ఉపాధ్యాయవర్గాల అంచనాలతో పాటు, ఎ గ్జిట్‌పోల్స్ పేరుతో సోషల్‌మీడియాలో చక్కర్లు కొడుతున్న అంచనాలతో

తరువాయి 2వ పేజీలో...

## ప్రభుత్వ విజయాల్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం

**కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఉద్యోగాల భర్తీ, సంక్షేమం అమల్లో కొత్త ఒరవడి**

**కాంగ్రెస్‌కు మోడల్ స్టేట్‌గా తెలంగాణ**

**కష్టపడి రాహుల్‌ని ప్రధానిని చేద్దాం**


**టీపీసీసీ విస్తృత స్థాయి భేటీలో సీఎం**

**ఫ్లెక్సీలతో కాదు.. ప్రజల్లో ఉంటేనే గెలుస్తాం: మీనాక్షీ నటరాజన్**



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి): "ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు చెప్పుకుందామన్న ఆలోచనే మనం చేయట్లేదు. కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఉద్యోగ, ఉపాధి కల్పన సహా అనేక అంశాల్లో కొత్త ఒరవడి సృష్టించాం. కాంగ్రెస్ పార్టీకి మోడల్ స్టేట్‌గా తెలంగాణ మారనుంది. బీజేపీ చెప్పే గుజరాత్ మోడల్‌కు ప్రత్యామ్నాయంగా తెలంగాణ మోడల్‌ను కాంగ్రెస్ తీసుకోవచ్చు. ఇది.. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావణం తీసుకురానుంది. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను నేతలే తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు, అనుబంధ సంఘాల చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడా జరగని కులగణనను పూర్తి చేయడం ద్వారా దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు. వంద శాతం పారదర్శకత, కచ్చితత్వంతో కులగణన చేసినందునే.. దీనిని ఎవరూ కోర్టుల్లో సవాల్ చేయలేకపోతున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సైతం శాశ్వత పరిష్కారం చూపగలిగామని చెప్పారు. 55,163 ఉద్యోగాల భర్తీతోపాటు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 50 లక్షల కుటుంబాలకు ఉచిత కరెంటు, రూ. 500కు గ్యాస్ సిలెండర్, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇంది రమ్మ ఆత్మీయ భరోసా.. వంటి పథకాలను ఏడాదిలోనే అమలు చేశామన్నారు.

తరువాయి 2వ పేజీలో...





## టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు ట్రాక్ పునరుద్ధరణ..

**సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి**

- సింగరేణి బృందాలకు తోడుగా సాహసోపేతంగా సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ చైర్మన్ ఎండీ ఎన్.బలరామ్
- ట్రాక్ పై నిలిచిన బురద మట్టిని తొలగిస్తున్న బృందాలు
- నిరాటంకంగా పూర్తి చేయడం కోసం 250 మంది రెస్క్యూ సిబ్బందిని 4 షిఫ్ట్ లుగా కేటాయింపు
- ప్రతి షిఫ్టులో చక్కని నైపుణ్యత, సుదీర్ఘ అనుభవం, శిక్షణ గల సింగరేణి రెస్క్యూ బృందాలు
- అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ టీం

2లో

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అండ

**ప్రోత్సాహకాలపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం**

**నెలాఖరులో రూ.300 కోట్ల బకాయిల విడుదల: శ్రీధర్‌బాబు**



హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. పరిశ్రమల స్థాపనలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నగరంలోని తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) భవన్‌లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సంయుక్తాధ్వ ర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం లో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన బృందం తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తుందని చెప్పారు. ఆయా ప్రభుత్వాలు దళిత పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై బృందం అధ్యయనం చేస్తుందని పేర్కొన్నారు. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగే లా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 'మినీ ఇండస్ట్రియల్ పార్క్'ను మహిళల కోసం అభివృద్ధి చేస్తామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10% ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. 2017 నుంచి సబ్సిడీల కింద పారిశ్రామికవేత్తలకు అందాల్సిన బకాయిలు రూ. 4500 కోట్లకు పైగా ఉన్నాయ ని, వీటిలో రూ. 2200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాలని చెప్పారు. ఈనెల చివరినాటికి రూ. 300 కోట్లు చెల్లిస్తామని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఎంఎసఎంఈలకు ఆర్థిక సాయం అందించేం దుకు రాష్ట్రప్రభుత్వం నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎసఈ) సహకారం తీసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం ఎఫ్‌టీసీసీఐ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎసఈ, రాష్ట్ర ప్రభు త్వం మధ్య ఒప్పం దం కుదిరింది. పారిశ్రామిక వేత్తలకు రుణాల విషయంలో సహకరించేం దుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని పరిశ్రమలశాఖ సంచాలకులు మల్సూర్ తెలిపారు.

## 6న క్యాబినెట్ సమావేశం!



**- ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లులు, అసెంబ్లీ నిర్వహణపైన చర్చ**

**- బడ్జెట్ తేదీలపై స్పష్టత వచ్చే అవకాశం**

హైదరాబాద్, ఫిబ్రవరి 28: మార్చి 6న రాష్ట్ర మంత్రి మండలి భేటీ జరగనుంది. ఆ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల బిల్లులపై చర్చించనున్నారు. ఈ బిల్లులను ఆమోదించేందుకు నిర్వహించ తలచిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల తేదీలను ఖరారు చేయనున్నట్లు సమాచారం. అలాగే బడ్జెట్ సమావేశాలను ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై చర్చించి, తేదీలను నిర్ణయించనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఎస్సీలను ఏ, బీ, సీ గ్రూపులుగా వర్గీకరించి మొత్తం 15 శాతం రిజర్వేషన్‌ను 59 కులాలకు కేటాయించడంపై ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ ప్రభుత్వానికి నివేదికను ఇచ్చింది. ఆ నివేదికను ఆమోదించి, ఎస్సీ వర్గీకరణను చట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లకు ఒక బిల్లు, విద్య, ఉపాధి రంగాల్లో 42శాతం రిజర్వేషన్లకు మరో బిల్లును అసెంబ్లీలో చర్చకు పెట్టి చట్టం చేయాలని నిర్ణయించింది. అనంతరం ఆ చట్టాలను పార్లమెంటుకు పంపి ఆమోదించాలని కేంద్రాన్ని కోరనుంది. ఒకవేళ ఆమోదించకపోతే కేంద్రంతో లడాయికి దిగైనా సరే వాటిని ఆమోదించేలా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అంశాలపైనా మార్చి 6న నిర్వహించే క్యాబినెట్ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు. అలాగే, బడ్జెట్ సమావేశాలకు సంబంధించి కూడా క్యాబినెట్ సమావేశంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.కాగా మార్చి ఒకటో తేదీ నుంచి5 వ తేదీ లోగా రెండు రోజులు ప్రత్యేకఅసెంబ్లీ నిర్వహించి ఎస్సీవర్గీకరణ,బీసీ రిజర్వేషన్ల బిల్లులను ఆమోదించుకుని, కేంద్రానికి పంపాలని ఇటీవల ప్రభుత్వం భావించింది. కానీ ప్రస్తుతం 6న క్యాబినెట్ భేటీ నిర్వహించి, తర్వాత అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ఉన్నట్టు సమాచారం.

## మహిళలను శక్తిమంతం చేయాలి

**- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

రాయదుర్గం, ఫిబ్రవరి 28 : విద్య, వాణిజ్యం, పారిశ్రామిక రంగాల ద్వారా మహిళలను శక్తిమంతం చేయాల్సిన అవసరం ఉందని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరి




ంగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్(సీఓడబ్ల్యూఈ) నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక ఉమెన్ ఇంటర్నేషనల్ సమ్మిట్ ఆన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ బీ2బీ ఎక్స్‌పో– 2025ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. మహిళా వ్యాపారులకు కొత్త అవకాశాలను అందించడమే లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. వ్యాపారాలను విస్తృత పరుచుకునేందుకు డిజిటల్ టెక్నాలజీ ఉపయోగ పడుతుందన్నారు. టెక్నాలజీ ద్వార లింగ అసమానతలు తగ్గుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ మా ట్లాడుతూ టెక్నాలజీతో మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సాధికారత ఇప్పు డు ఆర్థిక అభివృద్ధికి ప్రేరక శక్తిగా మారిందని చెప్పారు.

## మామునూరు విమానాశ్రయానికి పచ్చ జెండా

**వరంగల్ జిల్లాలో నిర్మాణానికి కేంద్రం ఓకే**

**ఏఏఐకి పౌరవిమానయాన శాఖ లేఖ**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఫలించింది. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. జీఎంఆర్‌తో ప్రత్యేకంగా చర్చలు జరిపారు. ఎట్టకేలకు ఆ సంస్థ అంగీకారం తెలపడంతో మామునూరు విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆ మంత్రిత్వ శాఖ




కార్యదర్శి అమిత్‌కుమార్ ఝా.. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) చైర్మన్‌కు లేఖ రాశారు. ఆ లేఖను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్(హెచ్ఐఏఎల్)కు జత చేశారు.

తరువాయి 2వ పేజీలో...

## స్వయం ఉపాధి పథకాలకు రుణాలివ్వండి



**ప్రభుత్వం తరపున మార్జిన్ మనీ, సబ్సిడీలిస్తాం..**

**2న రూ.6000 కోట్ల విలువైన యూనిట్ల పంపిణీ**

**బ్యాంకర్లతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, ఫిబ్రవరి 28: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాల అమలుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వం తరఫున మార్జిన్‌మనీ, సబ్సిడీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, నిరుద్యోగ యువతకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు. స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా రూ. 6,000కోట్ల విలువైన వివిధ యూనిట్లను వనపర్తిలో ఈ నెల 2న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపిణీ చేస్తారని తెలిపారు. ప్రజాభవన్‌లో శుక్రవారం బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. 'రైజింగ్ తెలంగాణ'లో బ్యాంకర్ల పాత్ర కీలకమని, ప్రపంచాన్ని ఆకర్షించేలా తమ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని చెప్పారు. స్వయం ఉపాధి పథకాల ప్రారంభం, సంక్షేమ పథకాల అమలును ఓ పండుగలా నిర్వహించనున్నామని, ఇవి రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి(జీఎసడీపీ)ని పెంచుతాయన్నారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐల ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేస్తున్నామన్నారు. ఒక్క వ్యవసాయ రంగానికే బడ్జెట్‌లో రూ. 52వేల కోట్లను కేటాయించామన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయిస్తున్నామని, 1000 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్‌కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకున్నామని వివరించారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులయ్యేవారికి బ్యాంకర్లు ఆర్థికంగా చేయూత అందించాలని కోరారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎసఎంఈ)కు ఆర్థిక చేయూత అందించేందుకు బ్యాంక ర్లు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్లపై తీవ్ర నిర్లక్ష్యం చూపారని ఆరోపించారు.

**3 ఎకరాల వరకు రైతు భరోసా జమ చేయండి:**

రైతుభరోసాలో భాగంగా 3 ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సా యం సొమ్మును జమ చేయాలని సంబంధిత శాఖల అధికారులను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకులు గోపీతో నిర్వహించిన సమీక్షలో ఆయ న మాట్లాడుతూ.. రైతు భరోసా కింద లబ్ధి పొందిన రైతుల వివరాలను గ్రామాల్లో ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శనకు పెట్టాలని ఆదేశించారు.

**సీఐఐ విందు సమావేశంలో భట్టి**

న్యూఢిల్లీ : యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ దెర్ లేయన్ గౌరవార్థం ఢిల్లీలోని పురానా ఖిల్లాలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసిన విందు సమావేశంలో తెలంగాణ తరపున ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారు. యూరోపియన్ కమిషన్ సభ్యులు, కేంద్ర మంత్రులు, యూరప్ దేశాల రాయబారులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విజయాల్ని ప్రజల్లోకి తీసుకెళ్దాం

మొదటి పేజీ తరువాయి...

ఇలా.. అన్ని విధాలుగా తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. "మంచిని మైక్‌లో, చెడును చెవిలో చెప్పాలని పెద్దలు చెబుతుంటారు. కానీ.. మనోళ్లు నా దగ్గరకు వచ్చినప్పుడు పథకాలు బాగున్నాయంటూ తలుపులు మూసి చెవిలో చెబుతున్నారు. బయట మైకులో మాత్రం ఎలా చెప్పాలో.. అలా చెబుతున్నారు. ఇది పార్టీకి తీవ్ర నష్టాన్ని తెచ్చి పెడుతోంది. అలా కాకుండా మంచిని మైకులో చెప్పి.. చెడును తన చెవిలో చెప్పాలి. పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునే ప్రయత్నం చేద్దాం" అని వ్యాఖ్యానించారు.

**కష్టపడ్డ వారికే పదవులు ఇచ్చాం**

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ సూచన మేరకు రేణుకాచౌదరికి, యువతకు అవకాశం ఇవ్వాలన్న రాహుల్‌గాంధీ ఆలోచన మేరకు అనిల్‌కుమార్ యాదవ్‌కు రాజ్యసభ సీట్లు ఇచ్చామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు రాని వారికి, పార్టీ కోసం కష్టపడ్డ వారికే తొలి విడత నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యం ఇచ్చామని, దాదాపు 80 శాతం మంది డీసీసీ అధ్యక్షులకు నామినేటెడ్ పదవులు దక్కాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. నామినేటెడ్ నియామకాల్లో ఏ ఒక్కటీ పైరవీకారులకు దక్కలేదని, కష్టపడ్డ వారికే దక్కాయన్నారు. అయితే, పార్టీ జెండాను మోసిన వారిలో అవకాశాలు దక్కాల్సిన వారు ఇంకా చాలా మంది ఉన్నారని, వీరికి రానున్న రోజుల్లో ప్రాధాన్యం ఇస్తామన్నారు. జిల్లా స్థాయిల్లో నామినేటెడ్ పోస్టులను మార్చి 10లోపు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వాటిలోనూ అవకాశాలు రాని వారికి జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. "అవకాశం వచ్చిన వారిలో కొందరు.. పదవి వచ్చేసింది కదా పని చేయాల్సిన అవసరం లేదనుకుంటున్నారని, అవకాశం రాని వారు.. పదవి రానప్పుడు ఎందుకు పనిచేయాలని అడుగుతున్నారు... వీటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే నామినేటెడ్ పోస్టులు దక్కించుకున్న వారి పని తీరును నిశితంగా పరిశీలిస్తున్నామని, సరిగ్గా పని చేయని వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ రెన్యువల్ చేయబోమని స్పష్టం చేశారు. "అసెంబ్లీ ఎన్నికల వేళ పార్టీ నేతలు, కార్యకర్తలు కసితో పని చేశారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఆ కసి, పట్టుదల ఇప్పుడు ఏమైంది? రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాల్సిన బాధ్యత తెలంగాణ నాయకులపై లేదా? బీజేపీ ఓటమి.. తెలంగాణ నుంచే ప్రారంభం కావాలి. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యే వరకూ కసిగా పని చేయాలి" అని పిలుపునిచ్చారు.

**ఫ్లెక్సీలు పెడితే గెలవరు**

ఫ్లెక్సీలు పెట్టినంత మాత్రాన ఎన్నికల్లో గెలవరని, నాయకులు ప్రజల్లో ఉంటేనే గెలుస్తారని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారు. పేద వారి మొహంలో నవ్వు చూసినప్పుడే ప్రభుత్వం పని చేసినట్లని పేర్కొన్నారు. కార్యకర్తల పోరాటాల వల్లే ఈ రోజు తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ ప్రభుత్వం తమదనుకునే పరిస్థితి ఉండాలన్నారు. పదవులు పొందిన వారు ప్రజల కోసం పని చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో కులగణన చేశామని, ఇది గొప్ప విషయమన్నారు. పాత అలవాట్లను విడిచిపెట్టి, నేతలందరూ పార్టీ కోసం శ్రమించాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఏఐసీసీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన ప్రక్రియ పకడ్బందీగా చేశామన్నారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాదిలో ప్రభుత్వం చేసిన పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్‌లో కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా అవకాశాలు వస్తాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. పార్టీ కోసం పని చేసే వారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, అవకాశాలు వాటంతటవే తలుపు తడతాయని భరోసా ఇచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై కేసీఆర్, హరీశ్, కేటీఆర్ లేనిపోని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కాగా, దీపాదాస్ మున్షీకి ధన్యవాదాలు తెలుపుతూ, కొత్త ఇన్‌చార్జి మీనాక్షికి స్వాగతం పలుకుతూ తీర్మానంచేసి.. ఆమోదించారు.

**కేంద్రంలో ఏక వ్యక్తి ప్రభుత్వం**

కేంద్రంలో ఏక వ్యక్తి ప్రభుత్వం ఉండాలని, దేశమంతా తన గుప్పిట్లో ఉండాలని ప్రధాని మోదీ ఆలోచిస్తుండగా.. ప్రజలకు మరిన్ని అధికారాలు ఉండాలని, ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ అత్యవసర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కులగణన చాలా బాగా జరిగిందని దేశంలోని సామాజిక శాస్త్రవేత్తలు ప్రశంసిస్తున్నారని తెలిపారు. వచ్చే ఏడాది పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలతోపాటు ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయంపైనా సమావేశంలో చర్చించామని ఆమె వెల్లడించారు.

## మామునూరు విమానాశ్రయానికి పచ్చ జెండా




మొదటి పేజీ తరువాయి...

ఈ విషయాన్ని రోడ్లు, భవనాల శాఖ కార్యాలయం కూడా ధ్రువీకరించింది. వరంగల్‌లోని మామునూరులో ఎయిర్‌పోర్టును అభివృద్ధి చేసి, అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు లేఖలో అమిత్‌కుమార్ ఝా పేర్కొన్నారు. హెచ్ఏఐఎల్ తన బోర్డు ఆఫ్ డైరక్టర్స్ సమావేశంలో మామునూరు విమానాశ్రయానికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధన నుంచి తప్పుకొంటూ ఇచ్చిన నిరభ్యంతర పత్రాన్ని కేంద్రం ఇప్పుడు ఆమోదించిందని తెలిపారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంపిన లేఖలను కూడా ప్రస్తావించారు. ఈ ఎయిర్‌పోర్టు అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని ఏఏఐకి అప్పగించేందుకు తెలంగాణ ప్రభుత్వం గతంలోనే రూ.205 కోట్లను విడుదల చేసిన విషయాన్నీ గుర్తు చేశారు.

**నిరభ్యంతర పత్రం సమర్పణతో..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో శంషాబాద్‌లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించిన విషయం తెలిసిందే. కాగా, ఆ సమయంలోనే కేంద్రం, హెచ్ఐఏఎల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. ఈ ఒప్పందంలోని క్లాజ్ 5.2 ప్రకారం.. శంషాబాద్ విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో 25 ఏళ్లపాటు కొత్తగా దేశీయ లేదా అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదనే షరతు ఉన్నట్లు పేర్కొంది. దీంతో ఈ పరిధిలో తెలంగాణలో మరో విమానాశ్రయం నిర్మాణం జరగలేదని వెల్లడించింది. ఈ ఒప్పందంపై హెచ్ఐఏఎల్ ఇచ్చిన నిరభ్యంతర పత్రాన్ని ఈ ఏడాది జనవరి 15న తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి సమర్పించిందని తెలిపింది. ఈ లేఖను పరిగణనలోకి తీసుకొని వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి అనుమతిస్తున్నట్లు స్పష్టం చేసింది. అయితే హెచ్ఐఏఎల్, కేంద్రం మధ్య కుదిరిన ఒప్పందంలోని క్లాజ్ 5.2పై ప్రస్తుతం ఇచ్చిన నిరభ్యంతర పత్రం కేవలం మామునూరు విమానాశ్రయానికి మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది.

## విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి : ఏ ఎం ఓ మల్లారెడ్డి



ములుగు జిల్లా వాజేడు మండలం న్యూస్ :
విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని ములుగు జిల్లా ఏ ఎం ఓ మల్లారెడ్డి అన్నారు వాజేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఏ ఎం ఓ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని అన్నారు. నిజజీవితంలో విద్యార్థులకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉండాలని మల్లారెడ్డి అన్నారు విద్యార్థి దశలోనే సైన్స్ పై మక్కువ పెంచుకొని పూర్తిస్థాయిలో పాఠ్యాంశాలను చదువుతూ అదనంగా కావలసిన సమాచారాన్ని ఉపాధ్యాయులు, వార్తాపత్రికలు ,ఇంటర్నెట్ ద్వారా సేకరించి సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థుల కృషి ఉండాలని ఆయన అన్నారు.ఎగ్జిబిట్స్ తయారికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, కుమార్ బాబులను ఆయన అభినందించారు.

**ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలి**
**ఎం ఈ ఓ తేజావత్ వెంకటేశ్వరరావు**

విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలని ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. సివి. రామన్ సముద్రంపై ప్రయాణం చేస్తూ అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని కనుక్కొని ప్రపంచానికి తెలియజేశారని ఆయన అన్నారు మన చుట్టూ అనేక అంశాలు సైన్స్ తో ముడిపడి ఉంటాయని మనం వాటిని గుర్తించలేకపోతున్నామన్నారు ప్రతి విద్యార్థి చూసే అంశాలను శాస్త్రీయ దృక్పథంతో చూస్తే అందులో నిగూఢమైన సైన్స్ ఉందని దాన్ని వెలికి తీసి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఆలోచన విధానం ఉండాలని వెంకటేశ్వరరావు అన్నారు. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని విద్యార్థులకు ఎంఈఓ తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులచే ఎగ్జిబిట్లు తయారు చేయడానికి ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

**విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి : హెచ్ఎం ఆనందరావు**

విద్యార్థుల ఆలోచనలు ఎప్పుడు స్థిమితంగా ఉండక మార్పు చెందుతూ ఉంటాయని వాటిని గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనలు ఉపయోగపడే అంశాల వైపు మళ్ళించి వారిని ప్రయోజకులు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని విపులీకరించి నోబెల్ బహుమతి పొందిన సివి రామన్ గురించి భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన సేవల్ని ఆనందరావు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్ మల్లయ్య ఆనంద్ రవి కుమార్ బాబు ప్రభాకర్ రాజేష్ రాజ్యలక్ష్మి అమ్మాజీ రాని వస్య మండలంలోని వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## టన్నెల్ బోరింగ్ మిషన్ వరకు ట్రాక్ పునరుద్ధరణ..



**సింగరేణి రెస్క్యూ బృందాల అవిశ్రాంత కృషి**

- సింగరేణి బృందాలకు తోడుగా సాహసోపేతంగా సొరంగ మార్గంలో రెస్క్యూ చర్యలను పర్యవేక్షిస్తున్న సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్
- ట్రాక్ పై నిలిచిన బురద మట్టిని తొలగిస్తున్న బృందాలు
- నిరాటంకంగా పూర్తి చేయడం కోసం 250 మంది రెస్క్యూ సిబ్బందిని 4 షిఫ్ట్ లుగా కేటాయింపు
- ప్రతి షిఫ్టులో చక్కని నైపుణ్యత, సుదీర్ఘ అనుభవం, శిక్షణ గల సింగరేణి రెస్క్యూ బృందాలు
- అత్యాధునిక గ్యాస్ కట్టర్స్ ను వినియోగిస్తున్న సింగరేణి రెస్క్యూ టీం



గోదావరిఖని, ఫిబ్రవరి 28 : (ప్రజా కలం ప్రతినిధి)రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎస్.ఎల్.బి.సి. వద్ద కీలక రెస్క్యూ ఆపరేషన్లో సింగరేణి బృందాలు ఉత్సాహంగా పాల్గొంటున్నాయి. శుక్రవారం సాహసోపేతంగా సొరంగ మార్గంలో జరుగుతున్న రెస్క్యూ చర్యలను సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ స్వయంగా పరిశీలించారు. సంస్థ ఛైర్మన్ తమతో పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్లో పాల్గొనడంతో సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తున్నారు. ఎన్.డి ఆర్.ఎఫ్ కల్నల్ తో కలిసి సింగరేణి ఛైర్మన్ 14 కిలోమీటర్ల సొరంగ మార్గంలో ప్రమాద స్థలి చేరువ వరకు పరిస్థితిని సహాయక చర్యలను పరిశీలించారు. సింగరేణి రెస్క్యూ బృందాల ఆధ్వర్యంలో జరుగుతున్న గ్యాస్ కటింగ్ పనులను ఆయన దగ్గరగా ఉండి పర్యవేక్షించారు. ట్రాకు పునరుద్ధరణ జరగాలంటే దానిపై కూలిన టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బి.ఎం) భాగాలను తొలగించాల్సి ఉంటుంది. ఈ పనిలో సింగరేణి రెస్క్యూ సిబ్బంది తమ వద్ద గల అత్యాధునిక గ్యాస్ కటింగ్ యంత్రాల ద్వారా ఇనుప పైపులను, గడ్డర్లను కత్తిరిస్తూ వేరు పరుస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకోవడం కోసం ఈ ట్రాక్ పునరుద్ధరణ అత్యవసరం కనుక దీనిపై సింగరేణి రెస్క్యూ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. అదే సమయంలో ట్రాక్ మీద పేరుకుని ఉన్న బురద మట్టిని కూడా రెస్క్యూ బృందాలు తొలగిస్తున్నాయి. మొత్తం 250 మంది సింగరేణి రెస్క్యూ సభ్యులు 24 గంటలు ఈ పనిలో పాల్గొనేందుకు వీరిని నాలుగు షిఫ్టులకు తగిన విధంగా విభజించడం జరిగింది. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఇచ్చిన పనిని సమర్థంగా పూర్తి చేయాలని సంస్థ ఛైర్మన్ రెస్క్యూ సిబ్బందికి సూచించారు.ఇదిలా ఉండగా ఎన్జీఆర్ఐ బృందాలు వారు ప్రమాద స్థలానికి చేరుకోవడానికి భూమి తొలిచే యంత్రాల (గ్రౌండ్ పెనట్రేటింగ్ ఇన్స్ట్రుమెంట్స్)ద్వారా ఐదు అనుకూలమైన ప్రాంతాలను ఎంపిక చేశారు. ఈ ప్రదేశాలలో తవ్వకాన్ని సమర్థంగా నిర్వహించడం కోసం ఎన్డిఆర్ఎఫ్ మరియు సింగరేణి బృందాలకు పనులు పురమాయించారు. దీనిలో సింగరేణి రెస్క్యూ బృందాలు అలుపెరగకుండా సమర్థంగా ముందుకు సాగుతున్నాయి. శుక్రవారం ప్రారంభమైన ఈ రెస్క్యూ ఆపరేషన్ ప్రత్యక్ష పరిశీలన, పర్యవేక్షణలో సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ తోపాటు జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అలుపెరగకుండా, అంకితభావంతో రెస్క్యూ సేవలందిస్తున్న సిబ్బందిని ఛైర్మన్ అభినందించారు. ఇచ్చిన లక్ష్యాలు సాధించాలని ఆయన సూచించారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలి

### సీనియర్ వైద్యులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిహెచ్ రాజమౌళి





**జనగామ ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)** విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలలో ఉండాలని కష్టపడి చదివి చదివిన స్కూలుకు,తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని డాక్టర్ రాజమౌళి అన్నారు. సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పెంబర్తి గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజమౌళి, ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్,తెలంగాణ ఉద్యమ నాయకులు అందే రవి,సీనియర్ జర్నలిస్ట్ మనోహర్ హాజరయ్యారు. విద్యార్థులకు ప్యాడ్స్ ను పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి మంచి మార్కులను సాధించి రాబోయే రోజులలో ఉన్నత స్థానాలలో ఉండాలని ఆకాంక్షించారు.డాక్టర్ రాజమౌళి మాట్లాడుతూ నేను కూడా 1972 లో ఇదే పాఠశాలలో చదివి డాక్టర్ గా ఉన్నత స్థానాల్లో ఉన్నానని మన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలంటే కష్టపడి చదివే మనస్తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలన్నారు. పాఠశాల నుంచి మొదటి మూడు స్థానాల్లో మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు బహుమతిని అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల తీర్పుపై ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి...

అభ్యర్థులు,వారి కోసం పనిచేసిన సంఘాల నాయకులు ఓట్ల లెక్కల్లో మునిగారు.మరోవైపున ఈనెల3వ తేదీన కౌంటింగ్ కోసం నల్లగొండలోని స్టేట్‌వేర్‌హౌస్ గోదాములవద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకం**

హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికలో ద్వితీ య ప్రాధాన్య ఓట్లే విజేతని నిర్ణయిస్తాయని ఉపాధ్యాయవర్గాల అంచనా. సిట్టింగ్ ఎమ్మెల్సీ, యూటీఎఫటీఎస్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి, పీఆర్‌టీయూ అభ్యర్థి పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీసీ, బహుజనవాదంతో పోటీచేసిన మాజీ ఎమ్మెల్సీ పూలరవీందర్, టీపీఆర్‌టీయూ మద్దతుతో పోటీలో ఉన్న పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తంరెడ్డి, స్వతంత్ర అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌కు మొదటి ప్రాధాన్య ఓట్లు ఎక్కువగా పోలయ్యాయని అంచనా. అయితే బహుముఖ పోటీ నెలకొనడంతో మొదటి ప్రాధాన్య ఓట్లలో ఎవరికీ కోటా రావడం కష్టమేనని తెలుస్తోంది. దీంతో ద్వితీయ ప్రాధాన్య ఓట్లే కీలకంగా మారనున్నాయని భావిస్తున్నారు. ఎలిమినేషన్ ప్రక్రియ మొదలయ్యాక స్వతంత్ర అభ్యర్థులు బరి నుంచి తప్పుకున్నాక, ఎక్కువగా మొదటి ప్రాధాన్య ఓట్లు పోలై ఎలిమినేట్ అయ్యే అభ్యర్థుల్లో దక్కిన ద్వితీయ ప్రాధాన్య ఓట్లు ఎవరు అధికంగా రాబడితే వారిని విజయం వరిస్తుందని ఉపాధ్యాయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో కీలక ఫ్యాక్టర్‌గా భావిస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, ఆదర్శ, ఆశ్రమ పాఠశాలలు, వ్యాయామ, భాషాపండితులు, ప్రైవేట్ ఉపాధ్యాయుల ఓట్లలో మెజార్టీ ఓట్లు ఎవరికి వచ్చాయనే అంశం కూడా విజేతను నిర్ణయించనుందని విశ్లేషిస్తున్నారు. మొత్తంగా ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తప్పనిసరిగా ఉంటుంద ని అంచనావేస్తున్నారు.

**ఇచ్చిన డబ్బుపై ఆరా తీస్తున్న అభ్యర్థులు**

ఈ ఎన్నికల్లో గతానికిభిన్నంగా పోటీని సవాల్‌గా తీసుకున్న కొందరు కీలక అభ్యర్థులు ఉపాధ్యాయులను ఆకర్షించేందుకు నగదు పంపిణీ చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే పంపిణీ చేసేందుకు వినియోగించిన ప్రతినిధులు కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులు, సంఘాల అంచనాల మేరకు చెల్లింపులు చేయలేదని అభ్యర్థులకు, సంఘాల ముఖ్యనేతలకు ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో వారు ఈ అంశంపై ఆరా తీస్తున్నారని చర్చ సాగుతోంది. ప్రధానంగా ముగ్గురు అభ్యర్థులకు సంబంధించి క్షేత్రస్థాయిలో కొన్ని ప్రాంతాల్లో నిర్ణయించుకున్న ప్రకారం పంపిణీ జరగలేదని, దీనిపై ఇప్పటికే సదరు అభ్యర్థులకు పూర్తి సమాచారం వచ్చిందని, కౌంటింగ్ పూర్తయ్యాక దీనిపై ఏం చేయాలనే అంశంపై నిర్ణయం తీసుకుందామని ఫిర్యాదు చేసిన వారికి తెలిపినట్టు ప్రచారం సాగుతోంది.

**3న కౌంటింగ్‌కు సన్నాహాలు**

ప్రతిష్ఠాత్మకంగా సాగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్ నల్లగొండలోని ఆర్జాలబావి ప్రాంతంలోని స్టేట్‌వేర్‌హౌసింగ్ గోదాముల వద్ద చేపట్టేందుకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే గట్టి బందోబస్తు నడుమ స్ట్రాంగ్‌రూమ్‌లను ఏర్పాటు చేశారు. పోలింగ్ బాక్సులన్నీ స్ట్రాంగ్‌రూముల్లో భద్రపరిచాక అభ్యర్థుల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ దగ్గరుండి తాళాలువేసి సీల్ వేయించారు. తిరిగి కౌంటింగ్ జరిగే 3వ తేదీన వీటిని తెరిచి లెక్కింపు ప్రక్రియ చేపడతారు.



## రంజాన్ పండుగను సామరస్యంగా జరుపుకోవాలి : ఏసిపి రాములు

శామీర్ పేట / ఫిబ్రవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి ) :
రంజాన్ పండుగను సామరస్యంగా జరుపుకోవాలని పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు తెలిపారు. శుక్రవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.... ఏ పండుగలు జరుపుకున్న సామరస్యంగా జరుపుకోవాలని సూచించారు. ఆవేశాలకు పోకుండా అందరు కలిసి పండుగలను జరుపుకోవాలని తెలిపారు. ఎవరైనా మతసామరస్యాలని రెచ్చగొడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వివిధ గ్రామాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





**FORM IV ( See Rule 8)**

**Statement about ownership and other particulars about newspaper PRAJA KALAM to be published in the first issue every year after the last day of February**

| | |
|---|---|
| 1. Place of publication | : **Nizamabad** |
| 2. Periodicity of its publication | : Telugu DAILY (M) |
| 3. RNI Registration No. | : TELTEL/2010/33275 |
| 4. Printer's Name | : **Kalakonda Ramakrishna** |
| Nationality | : INDIAN |
| Address | : H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001 |
| 5. Publisher's Name | : **Kalakonda Ramakrishna** |
| Nationality | : INDIAN |
| Address | : H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001 |
| 6. Editor's Name | **Kalakonda Ramakrishna** |
| Nationality | : INDIAN |
| Address | : 5-36, Pillaipally(V), Pochampally (M) Yadadri Bhuvanagiri Dist. 508284 |
| 7. Names and address of Individuals who own the news paper and partners of share holders holding more than one percent of the total capital | : **Kalakonda Ramakrishna** 5-36, Pillaipally(V), Pochampally (M) Yadadri Bhuvanagiri Dist. 508284 |

I, **Kalakonda Ramakrishna** here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

**Date : 01.03.2025**
**Place: Nizamabad**

**Sd/-**
**Kalakonda Ramakrishna**
**Publisher**



## గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
ఐుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

శనివారం, మార్చి 1, 2025




## జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్న శ్రీ సరస్వతి విద్యా మందిర్

భీమరం ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. సేవ్ వాటర్ మరియు వాటర్ ఫిల్టరేషన్ బెడ్ ప్రాజెక్టు మరియు ఫొటో సింథసిస్ ఇంకా అనేక రకమైన ప్రాజెక్టులు తయారుచేసి పాఠశాల పిల్లలందరికీ ఆ యొక్క ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను వివరించడరు పిల్లలందరూ చాలా ఆసక్తిగా ప్రాజెక్టును చూసి వారి వారి యొక్క




అనుభూతుల్ని పంచుకున్నారు. సర్ సీవీ రామన్ ఎఫెక్ట్ కాంతి పుంజమును కనుగొన్న రోజు కనుక జాతీయసైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం. మనకు సైన్స్ ఎంతో దోహదపడుతుందని, ఈ సైన్స్ ద్వారా మనకు ఎన్నేన్నెన్నో ఎన్నో కొత్తవిషయాలు కనుగొంటూ శాస్త్రవేత్తలు మనకు తెలియజేస్తున్నారని, మీరుకూడా ఒక విశాయాన్ని పరిశీలుస్తూ దానిని అన్వేషస్తూ మీ ఆలోచశక్తిని పెంచుతూ మీరుకూడా భవిష్యత్తులో మంచి శాస్త్రవెత్తలు అవ్వాలని కోరుకుంటూన్నామని ప్రిన్సిపాల్ దాసరి పరంధామ్ మరియు కరస్పాండెంట్ తోగిటి జగదీశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మపురి జామ మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు

**- సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ ఎలపాటి రామ్ నరసింహారెడ్డి**

**- ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**




ఎండపల్లి, ధర్మపురి ఫిబ్రవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రం లో సీసీ కెమెరాలు ప్రారంభం ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసు లతో సమానమన్న ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రామ్ నరసింహ రెడ్డి సీసీ కెమెరాలు ప్రారంభించిన ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి ధర్మపురి పట్టణం లోని జామ మసీద్ లో ధర్మపురి సిఐ రా%శీ%నరసింహారెడ్డి సూచన మేరకు జామ మసీదులో ఆరు కెమెరాల ను మసీద్ కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది శుక్రవారం రోజున సీఐ అట్టి కెమెరాలను ప్రారంభించటం జరిగింది. ఈ సందర్భంగా సీఐ ఎలపాటి రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాలు సమాజంలో నేరాలను అదుపు చేయడానికి, చేదించటాని కి ఉపయోగపడతాయని ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీస్ లతో సమానమని చెప్పారు. ప్రతి దేవాలయం, మసీద్, చర్చ్ లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకు లను ఈ సందర్భంగా సీఐ కోరడం జరిగింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అజ్మత్ అలీ నీ సిఐ అభినందించారు. ఈ కార్యక్రమం లో ధర్మపురి ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనిషి మనుగడకు సైన్స్ కీలకం

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**




మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాకలం) మానవ జీవితంలో సైన్స్ పాత్ర ఎంతో కీలకం అని శాంతి పరిరక్షణ సిద్ధాంతాన్ని ఆమోదించిన రోజునే సైన్స్ దినోత్సవంగా పరిగణించడం జరుగుతుందని ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. మెట్ పల్లి లోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమం లో ఆయన పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను అభినందించారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు విద్యార్థులకు విద్యార్థి దశ నుంచి సైన్స్ పట్ల అవగాహన ఉండాలని అప్పుడే వాళ్ళు చదువులలో ప్రయోగాలలో మంచి నైపుణ్యం కనబరుస్తారని అన్నారు. ఇలాంటి సైన్స్ డే కార్యక్రమంలో కాకుండా స్కూల్ లో ఇంటిదగ్గర సొంతంగా ఆలోచిస్తూ సొంతంగా రూపకల్పనలు చేసే విధంగా ఆలోచించాలని తెలిపారు. విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని తెలిపారు.



## ఊషన్నపల్లిలో ఘనంగా సైన్స్ మేళా

**- పాఠశాల పిల్లల్ని అభినందించిన ఎంఈఓ**




కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సైన్స్ మేళా పలువురిని ఆకర్షించింది. పిల్లలు తయారుచేసిన వివిధ నమూనాలు, ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, పెద్దంపేట ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి, తల్లిదండ్రులు, గ్రామస్తులు సైన్స్ మేళాను సందర్శించి,పాఠశాల పిల్లల్ని అభినందించారు. సైన్స్ మేళాలో ఒక చిన్నారి స్టెతస్కోప్ తో ఎంఈఓ గుండె కొట్టుకొనడాన్ని పరీక్షించింది. సైన్స్ మేళాలో జనతా ఫ్రిడ్జ్,కూలర్,టీవీ,అగ్నిపర్వతం, ఇండ్లు,దుస్తుల రకాలు,ధాన్యాలు,చిరుధాన్యాలు, కూరగాయలు,పక్షులు, జంతువులు,చెట్లు,ప్రథమ చికిత్స పెట్టె,అస్థి పంజరం,శ్వాస వ్యవస్థ,మూత్రపిండాలు,జీర్ణ వ్యవస్థ,గాలిమర,విటమిన్లు,గణిత భావనలు,ఆకారాలు,టాన్ గ్రాం మొదలైన నమూనాలను తయారు చేశారు. గాలి ఒత్తిడిని కలుగజేస్తుంది,మాయావర్షం వంటి అనేక ప్రయోగాలు చేసి చూపించారు. భారతీయ శాస్త్రవేత్తల ఫోటోలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన శాస్త్రం దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల పిల్లల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పిల్లల్లో శాస్త్రీయ భావనను పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం పరిసరాల విజ్ఞానం,గణిత సబ్జెక్టులపై పిల్లలకు క్విజ్ పోటీ నిర్వహించారు. ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన పిల్లలకు త్వరలోనే బహుమతులను ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహేష్, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య, సుదర్శన్ రెడ్డి,ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్,కె.శ్రీవాణి,తల్లిదండ్రులు పిల్లలు గ్రామస్తులు,పలువురు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

మేడిపల్లి ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి

2024 మార్చి నెల నుండి పదవి విరమణ పొందుతున్న ఉద్యోగ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అయిన గ్రాటివిటీ , కమ్యుటేషన్ ,జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్ , సంపాదిత సెలవుల పేమెంట్స్ కొరకు నెలల తరబడి వేచి చూడవలసి వస్తుంది అని వెంటనే చెల్లించాలని పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు యల్లా అమర్నాథ్ రెడ్డి తెలిపారు జిల్లా పరిషత్ హై స్కూల్ కల్వకోట లో పనిచేస్తున్న అందె రాజేంద్రప్రసాద్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గారి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న డిఏలు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని వారి కోరారు 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని వారు కోరారు ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలు పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడతాయని వారన్నారు ఈ



సందర్భంగా వారు రాజేంద్రప్రసాద్ గారు విధి నిర్వహణలో ఎంతోమంది పేద విద్యార్థులకు దిశా నిర్దేశం చేసి వారి భవిష్యత్తును తీర్చిదిద్దారని వారన్నారు అనంతరం రాజేంద్రప్రసాద్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మేడిపల్లి. కోరుట్ల కథలాపూర్ మండల విద్యాధికారులు లక్ష్మి నరసయ్య నరేష్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మల్లేశం రాజేందర్ మాజీ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయలు విద్యార్థిలు పాల్గొన్నారు

## చదువుతో సంస్కారం తోడైతేనే విజయం వరిస్తుంది

**- విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**







మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) చదువుతో పాటు సంస్కారం, విద్యతో పాటు వినయం తోడైతేనే ఎంచుకున్న లక్ష్యాలు నెరవేరుతాయని విశ్రాంత ప్రిన్సిపాల్, రచయిత, కాలమిస్ట్ బుర్ర మధు సుధన్ రెడ్డి అన్నారు. మెట్‌పల్లి తెలంగాణ మైనారిటీ పాఠశాల, జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సైన్స్ రంగంలో పరిశోధనలు చేసే స్థాయికి చేరుకోవడమే లక్ష్యంగా కృషి చేయాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. పరీక్షలు దగ్గరపడుతున్న కొద్దీ విద్యార్థుల్లో మానసిక ఆందోళన పెరిగిందని, భయం వీడితేనే సత్ఫలితాలు అందుతాయని తెలిపారు. సైన్స్, టెక్నాలజీ, ఇంగ్లీష్, మ్యాథ్స్ రంగాల్లో నిష్ణాతులైన యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ప్రతి పరీక్షలో కొంత ఎక్కువ మార్కులను సాధిస్తూ తమ రికార్డును తానే బ్రేక్ చేస్తూ ఎదగాలన్నారు. ఇంటర్‌లో 900 మార్కులు, 10వ తరగతిలో 9.0 గ్రేడ్ దాటిన విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం, విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందిస్తామని ప్రకటించారు. గౌరవ అతిథి లయన్ రాళ్లబండి శంకర ప్రసాద్? రెడ్డి మాట్లాడుతూ గురువుల బోధనలు నమ్మిన వారందరూ తమ తమ జీవితాల్లో అద్భుతాలను సాధించారని అన్నారు. మనిషిగా మానవత్వాన్ని పెంపొందించుకోవాలని సలహా ఇచ్చారు. సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ కనకం తిరుపతి తమ కళాశాల విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని సంతోషం వ్యక్తం చేసారు. మెట్‌పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు వేణుగోపాల్ కూడా పాల్గొని మాట్లాడారు. ఈ వేదిక మీద రాజరాజేశ్వర లయన్స్ క్లబ్ సౌజన్యంతో పదవ తరగతి, ఇంతటర్ విద్యార్థులకు 100 మందికి పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ ఉచితంగా వితరణ చేసారు.

## "ఆర్థిక క్రమశిక్షణతో కూడిన పొదుపే భవిష్యత్తుకు భరోసా"

**- అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత**

జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా "ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు" నిర్వహిస్తున్న తరుణంలో శుక్రవారం రోజు జిల్లా లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఏర్పాటు చేసిన వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ బి. ఎస్. లత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ తమ ఆదాయ వ్యయాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎదుటి వారిని చూసి ఆడంబరాలకు పోయి తమ ఆర్థిక స్థోమతకు, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తున్నారని తద్వారా వాటి కోసం అప్పులు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి సతమతమవుతున్నారని కొన్ని కొన్ని సందర్భాల్లో ఆర్థిక సమస్యలు ఆత్మహత్యలకు కూడా5దారి తీస్తున్నాయని ఆమె చెప్పారు. కాబట్టి ప్రతి వ్యక్తి తమ కుటుంబ బడ్జెట్ రూపకల్పన చేసుకోవాలన్నారు. తద్వారా తాము చేసే ఖర్చులు తగ్గించి పొదుపు చేయడానికి దోహదపడుతుందని ఆమె సూచించారు. జిల్లా లీడ్ బ్యాంక్



మేనేజర్ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి సంపాదన ముఖ్యమే కానీ ఎంత సంపాదిస్తున్నమన్నది ముఖ్యం కాదని ఎలా ఖర్చు చేస్తున్నామన్నదే ప్రధానం అని.. దాని పైనే మన వ్యక్తిగత ఆర్థికాభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు పొదుపు చేయడానికి బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ రంగ సంస్థలను మాత్రమే ఎంచుకోవాలని అప్పుడే మీ పొదుపు డబ్బులకు సరైన భద్రత, భరోసా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిణి సత్యమ్మ, బిసి సంక్షేమ అధికారిణి సునీత, జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్, వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భీమేశ్వర స్వామి జాతర కళ్యాణం




భీమారం ఫిబ్రవరి 28 : జగిత్యాల జిల్లాలోని భీమరం మండల కేంద్రంలోని పురాతన స్వయంభుగా వెలిసిన శ్రీ భీమేశ్వర స్వామి జాతర కళ్యాణ మహొత్సవం అంగరంగ వైభవంగా శివరాత్రి రోజున ప్రారంభమై మూడు రోజులపాటు సాగే కళ్యాణం అర్చకులు, గోపాలకృష్ణ శర్మ, అశోక్,శర్మ, వినయ్ శర్మ ఆధ్వర్యంలో వైభోగం కన్నుల పండుగగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు. పురాతన శివాలయం లో గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాలు స్వీకరించరు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శానిగరపు స్వామి, వైస్ చైర్మన్ నల్ల గణేష్ , కోశాధికారి ఐలేటి సతీష్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు రఘు , ఉప సర్పచ్, బస్వరాజుల రాజ్, బక్కూరి నరేష్, ద్యవనపెల్లి, సుధీర్,రాకేష్,సంజీవ్, ప్రశాంత్,ప్రకాష్, స్వామి రెడ్డి, అర్చకులు నంబి గోపాలకృష్ణ శర్మ ,అశోక్,శర్మ , వినయ్ శర్మ, ఆధ్వర్యంలో గ్రామస్తులు యువకులు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఎడ్ల బండ్ల పోటీలు

గొల్లపెల్లి ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం లోత్తునూర్ గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం శ్రీ రాజరాజేశ్వర



స్వామి ఆలయ కమిటీ అధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సి. ఐ ఎ. నరసింహ రెడ్డి ఎస్.ఐ సతీష్ లు ప్రారంభించారు. ఈ పోటీలలో మొత్తం 15 ఎడ్ల బండ్లు పాల్గొనగా వారిలో మొదటి బహుమతి దెబ్బటి సాయి వెంకట్ సితారంపల్లి వీరికి మూస్కు నిషాంత్ రెడ్డి పావుతులం బంగారం, రెండవ బహుమతి మదాసు వెంకట శివ వీరికి తాండ్ర ప్రశాంత్ పది తులాల వెండి మూడవ బహుమతి షేక్ అయాన్ తిర్మలాపూర్ వీరికి ఒరగంటి మల్లేష్ నాలుగు తులాల వెండిని విజేతలకు దాతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ ,బోనాల రత్నయ్య ,రేగొండ సత్యనారా యణ, పుట్టపాక సత్యం పొన్నం స్వామిగౌడ్,ఆకుల సుమన్,ఎన్ లక్ష్మీకాంతం, శ్రీనివాస్,తిరుపతి,శేఖర్,మల్లేశం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ మహొత్సవం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక శివరాత్రి సందర్భంగా రాత్రి కళ్యాణం అనంతరం రాత్రి శోభారయాత్ర ఘనంగా నిర్వహించారు. శుక్రవారంనాడు ఉదయం శ్రీ వీర బ్రహ్మం గారి ఆలయం వద్ద నుండి పోలేరమ్మ ఆలయం వరకు బోనాలతో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలేరమ్మ ఆలయంలో హెూమ యాగాలతో చేశారు. తీర్థ ప్రసాదమంత్రం అన్న వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ దురిశెట్టి నటరాజ్ ఇందూరి గిరిధర్, వంగల మహేశ్, కోటగిరి తిరుమల చారి, శ్రీరామోజు ప్రవీణ్,గాలిపెల్లి నాగరాజు, తుమ్మనపల్లి రాంప్రసాద్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి మురళి,నాంపల్లి మారుతి, ఇల్లెందుల శ్రీధర్, వంగల మహేందర్, ఏలేశ్వరం నరసయ్య, తునికి ఆనంద్, భూమేశ్వర్,శేఖర్, ఆకోజి శ్రీధర్, కడార్ల హరికృష్ణ, కోటగిరి దశరథం, దోనోజీ వెంకటేశ్ స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కోరుట్లలో కత్తులతో వీరంగం

మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం): కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద యువకులు కత్తులతో వీరంగం సృష్టించారు. దుకాణానికి ఎదురుగా మరో వ్యక్తి బండి అడ్డు ఉంచి వ్యాపారం చేస్తున్నాడని దుకాణం యజమాని ప్రశ్నించడంతో ఇరువురి మధ్య మాట మాట పెరిగి గొడవకు దారితీసింది. ఈ క్రమంలో కత్తులతో దాడి వరకు వెళ్ళింది. ఒక్కసారిగా కత్తితో దాడికి దిగడంతో అక్కడున్న ప్రజలు పరుగులు తీశారు.



విషయం తెలుసుకున్న కోరుట్ల పిఎస్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కత్తిపోటుకు గురైన వ్యక్తిని ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తి వివరాలు ఇదమిద్దంగా తెలియ రాలేదు. ఘటనకు సంబంధించి బాధితుని ద్వారా ఫిర్యాదు స్వీకరించిన కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 45 రోజులు వేడుకలు.. 66 కోట్ల పుణ్యస్నానాలు

భారత ఆధ్యాత్మిక ప్రగతికి నిదర్శనమైన కుంభమేళకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి కోట్ల మంది భక్తులు పోటెత్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని గంగా, యమునా, సరస్వతి నదుల పవిత్ర త్రివేణి సంగమంలో 45 రోజుల పాటు సాగిన వేడుకలు.. ఆద్యంతం ఆధ్యాత్మికత, భక్తిపారవశ్యంతో నిండిపోయాయి. కనీవిని ఎరుగని రీతిలో నిర్వహించిన 'మహా కుంభమేళా' పరిసమాప్తం అయ్యింది. 144 ఏళ్లకోసారి వచ్చే ఈ విశిష్ఠ కుంభమేళా జనవరి 13న ఆరంభమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద జన జాతరగా భావిస్తున్న ఈ మహా స్నానఘట్టం మహా శివరాత్రితో ముగిసిపోయింది. చివరి రోజున అమృత స్నానం ఆచరించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. ఉదయం 5.30 గంటల నుంచే స్నాన ఘట్టాలు భక్తులతో కిక్కిరిసిపోయారు. చివరి రోజున సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు అమృతస్నానం ఆచరించారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. దీంతో, మహా కుంభమేళా స్నానాలు ఆచరించిన మొత్తం భక్తుల సంఖ్య 66 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటించింది. భక్తుల సంఖ్యలో అనుకున్న స్థాయికి మించి పెరుగుదల నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చైనా, భారత్ మినహా ఇతర అన్ని దేశాల జనాభా కంటే ఎక్కువ సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులతో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలకు చెందిన వారు కూడా ఈ మహా క్రతువులో పాల్గొన్నారు. ముగింపు సందర్భంగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ 'ఎయిర్‌షో' నిర్వహించింది. మహా కుంభమేళా క్షేత్ర గగనతలంలో ఈ ప్రత్యేక ఎయిర్‌షో ఆకట్టుకుంది. చివరి రోజున ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. అదనపు బలగాలను మోహరించారు. మహా కుంభమేళా-2025లో ఎంతో మంది సామాన్య వ్యక్తులు సెలబ్రిటీలుగా మారారు. వారిలో ప్రముఖులైన వారిలో మధ్యప్రదేశ్‌కు చెందిన 16 ఏళ్ల మోనాలీసా మొదటి స్థానంలో ఉంటారు. ఈమె పూసలు విక్రయించే ఆవిడ కాగా.. రాత్రికి రాత్రే సెలబ్రిటీగా మారిపోయింది. సోషల్ మీడియాలో ఆమె వీడియోలు ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయంటే ఆమెకు ఎంత క్రేజ్ వచ్చిందో అర్థం చేసుకోవచ్చు. కుంభమేళా ప్రాంగణంలో జనాలంతా ఆమెతో ఫోటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. అదృష్టం కొద్దీ మోనాలీసాను సినిమా ఛాన్స్ వరించింది. ఆ తర్వాత.. 'ఐఐటీ బాబా' గుర్తింపు తెచ్చుకున్న అభయ్ సింగ్ అనే బాబా కూడా ఫేమస్ అయ్యాడు. ఆయన ఐఐటీ బాంబే ఏరోస్పేస్ ఇంజనీరింగ్ చదివారు. ఆ తర్వాత బాబాగా మారిపోయారు. అందుకే, ఆయనకు ఐఐటీ బాబా అని పిలిచారు. మహా కుంభమేళాలో అమృత స్నానమైన 'మౌని అమావాస్య' సందర్భంగా జనవరి 29న ఘోర విషాదం చోటుచేసుకొంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయండా రాత్రి సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రద్దీ నియంత్రణలో వైఫల్యం కారణంగా తొక్కిసలాట జరిగి ఏకంగా 30 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. రాత్రి 1.30గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని నింపినప్పటికీ ప్రయాగ్‌రాజ్‌కు భక్తుల సంఖ్య ఏమాత్రం తగ్గలేదు. మరోవైపు, మహా కుంభమేళాకు తరలి వెళ్లే భక్తుల రద్దీ కారణంగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో కూడా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఏకంగా 18 మంది చనిపోయారు.మహా కుంభమేళాలో మొత్తం మూడు సార్లు అగ్నిప్రమాదాలు సంభవించాయి. కుంభమేళా-2025లో పేద వర్గాల నుంచి రాజకీయ, సినీ, వ్యాపార, ఇతర రంగాలకు చెందిన ఎంతోమంది ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కట్టుదిట్టమైన భద్రత నడుమ మహా కుంభమేళా స్నానం ఆచరించారు. క్షణం తీరిక లేకుండా గడిపే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న ప్రయాగ్‌రాజ్ వెళ్లి త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేశారు. కోట్లాది మంది భక్తుల మాదిరిగానే తాను కూడా దైవాశ్వీరాదం పొందానని మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచ కుభేరుల్లో ఒకరైన రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ, తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో స్నానమాచరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలి రాష్ట్రాల సీఎంలు, బీజేపీతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో మహా కుంభమేళాలో పాల్గొన్నారు.

## నూతన సంఘ బాధ్యులకు సన్మానం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాకలం) ఐలాపూర్ గ్రామ గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో మెట్పల్లి గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పూదరి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ డైరెక్టర్లు ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో ఐలాపూర్ గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐలాపూర్ గీత కార్మిక సంఘ అధ్యక్షులు బండి నరేష్ గౌడ్, క్యాషియర్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గంగాధర్, రాజలింగం, రాజనర్సయ్య, జలంధర్, ప్రసాద్, సురేశ్,సత్యనారాయణ, వెంకటి,డైరెక్టర్లు సత్తయ్య, ఎనుగందుల శ్రీనివాస్, గుండావేని ప్రణయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి రాజేందర్ గౌడ్,బక్కూరి రమేశ్, పుల్లచిన్నయ్య గౌడ్, ముంజ సత్య నారాయణ గౌడ్, చిన్న అంజా గౌడ్, సుద్దాల వెంకటి, జోగినిపల్లి రాజేశ్వర్, వన్నెల శ్రీనివాస్, గీత కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ లో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### - జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

మంగపేట మండలంలో తిమ్మంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలను ఎండగడుతూ ప్రజలకు దగ్గరగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉండాలని అన్నారు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు పదేళ్ళ కాలంలో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అభివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు, మోసపూరిత 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం దగా చేస్తుందని అన్నారు వృద్ధులకు,వికలాంగులకు 4వేల రూపాయిలు, 6వేల రూపాయిలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డ్స్ ఏటు పోయే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుంది అని అన్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పి బిఅర్అర్ పార్టీ ఆదరించి అధికారంలో తీసుకురావాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ తోట రమేష్ కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్ పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ కొమరం ధనలక్ష్మి యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగారమేష్ చిట్టీమల్ల సమ్మయ్య చిలకమర్రి రాజేందర్ కోరం సంతోష్ చల్లగురుగుల తిరుపతి మల్లికంటి శంకర్ చిలకమర్రి లక్ష్మయ్య గాదె శ్రీనివాస చారి అయూబ్ బుట్టో దంతానపెల్లి నరేందర్ నాగేష్ పండా శ్రీను ఎగ్గడి అర్జున్ సోషల్ మీడియా వారియర్స్, పూజారి సతీష్, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# లక్ష్యంతో పయనిస్తే విజయం మీ వెంటే

### - ట్రినిటీ చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి
### - ట్రినిటీలో ఘనంగా పరంపర 2K25 వేడుకలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణం లోని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం పరంపర 2K25 డిప్లొమా ఫేర్వెల్ వేడుకలు ఘనంగా




జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రినిటీ విద్యాసంస్థల ఛైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో పట్టుదలగా చదివితే విజయం మీ వెంటే ఉంటుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని,తద్వారా తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రినిటీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచేందుకు ఫీల్డ్ ట్రిప్,ఇండస్ట్రియల్ విజిట్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపల్ డాక్టర్ గణేషన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు, పరిశ్రమల్లో డిప్లొమా విద్యార్థుల పాత్ర, అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,క్రీడా విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్,ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్,ఏవో సురేష్,రాజిరెడ్డి,చొప్పరి వంశీ,వివిధ విభాగాల హెచ్ఓడీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్ ఎక్స్ పో తో సృజనాత్మకత వెలువడుతుంది

### - గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్
### - గాయత్రి విద్యా నికేతన్ సైన్స్ ఎక్స్ పో సంబరాలు

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

విద్యార్థి దశలోనే సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎక్స్ పో ఎంతగానో దోహదపడుతుందని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ క్యాంపస్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త మరియు నోబెల్ బహుమతి గ్రహీత డా.సి.వి.రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణను పురస్కరించుకుని ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. విద్యార్థులు తమ శాస్త్రీయ ప్రదర్శనల ద్వారా ఆవిష్కరణలకు,శాస్త్ర విజ్ఞానానికి గల ప్రాధాన్యతను తెలుసుకునేలా ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాస్త్ర అభివృద్ధి సమాజంలో ఎంత ముఖ్యమో వివరిస్తూ విద్యార్థులను ప్రేరేపించారు. శాస్త్రం మన జీవితంలో ఓ కీలక పాత్ర పోషిస్తోంది. విద్యార్థులు అన్వేషణ భావనను పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులకు విజ్ఞ శాస్త్రం పట్ల అభిరుచి కలిగేలా,వారిలో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీయడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు



విజ్ఞాన సంబంధిత ప్రదర్శనలు,ప్రాజెక్ట్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ విధానం,న్యూ ఇన్నోవేషన్ ఆఫ్ ఫార్మింగ్,వ్యర్థాల నుండి కరెంట్ ఉత్పత్తి,ప్లాస్టిక్ నుండి ఇటుకల తయారీ,అగ్ని ప్రమాదాలను పసిగట్టే నమూనా,పార్క్ ఆఫ్ ట్రిగొనమెట్రీ తదితర నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఇటీవల మహబూబ్ నగర్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాజ్య స్తరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని -2025 లో పాల్గొన్న 9వ తరగతికి చెందిన అమీమా తస్లీం,గైడ్ టీచర్ ఎం.సదానందం లకి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం విజ్ఞాన సాధనలో విద్యార్థుల ఉత్సాహాన్ని పెంపొందించడంతో పాటు,శాస్త్రవేత్తల గొప్పతనాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్,సదానందం,శ్రీనివాస్,రమేష్ బాబు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహణ

ఎండపల్లి, ఫిబ్రవరి 28 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి తెలిపారు బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ సర్ సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని




భవిష్యత్తు తరాలకు ఎదురయ్యే సవాళ్లను దీటుగా ఎదుర్కోవా లంటే కేవలం అది సైన్సు లో జరిగే నూతన ఆవిష్కరణల ద్వారానే సాధ్యమని కరోనా లాంటి కష్ట కాలములో సమస్త మానవాళిని కాపాడింది సైన్స్ మాత్రమేనని మూఢనమ్మకాలను వదిలి పెట్టాలని విద్యార్థిని, విద్యార్థుల కు వివరించారు మంచి అలవాట్ల ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడిపి ఉన్నత స్థాయికి ఎదగాలని సర్ సివి రామన్ వలే పెద్ద సైంటిస్టులు గా ఎదగాలని పిలుపునిచ్చారు విద్యార్థులు తయారు చేసిన 75 వివిధ ప్రాజెక్టులను సందర్శన కొరకు నాలుగు గదులలో ప్రదర్శించారు ఈ ప్రదర్శనను గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి పొన్నం స్వరూప- తిరుపతి ప్రారంభించారు ఎండపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అసిస్టెంట్ సెక్రటరీ కుమారస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ జి శిరీష ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎస్ రమాదేవి ఎం శ్రీనివాస్ ఎన్ నరేష్ కుమార్ బి బి శ్రీలత కే క్రిష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ
### - ఇంటర్ పరీక్షల కోసం 23 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
### - ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
### - పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి




పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 23 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం ఉండవద్దని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా మున్సిపల్,పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన,ఆర్టిసి,విద్యుత్, పంచాయతీ,మునిసిపల్,పోస్టల్, సంబంధిత ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ ఏకతాటిపై ఉంటేనే ప్రభుత్వ పథకాలు

### - టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గూట్ల శ్రీహరి
### - కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో టైలర్స్ డే వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)స్వయం ఉపాధి మీద జీవనం సాగించే టైలర్స్ ఏకతాటిపై ఉంటేనే ప్రభుత్వం పరంగా సంక్షేమ పథకాలను అందుకునే అవకాశం ఉందని కాల్వ శ్రీరాంపూర్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గూట్ల శ్రీహరి అన్నారు. ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఫిబ్రవరి 28 న ప్రపంచ టైలర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా టైలర్స్ డే జరుపుకుంటారని,కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. టైలర్స్ డేను ఉద్దేశించి వారు మాట్లాడుతూ. టైలరింగ్ చేస్తూ సమాజంలో ఆత్మగౌరవంతో మన కాళ్లపై మనం నిలబడాలన్నారు. కుటుంబ పోషణలో మనవంతుగా చేయూతనందిస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న టైలరింగ్ చేసే వృత్తిపరంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గూట్ల శ్రీహరి,క్యాషియర్ వొడ్నాల రమేష్,యూనియన్ సభ్యులు వొడ్నాల రాజయ్య,రావుల శ్రీనివాస్,వొడ్నాల గట్టు స్వామి,రాయబారపు రాజయ్య,సొమ రాజయ్య,ఉమ్మాల సదయ్య,గాజుల సూరయ్య,గోలి శ్రీకాంత్, పాసికంటి రవీందర్,రవీందర్,తిప్పనవేన కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సంఘం అధ్యక్షులు గా వూటూరి ప్రదీప్

జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజాకాలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా ఎల్ పి జి డిస్ట్రిబ్యూటర్ల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు తెలిపారు. అధ్యక్షునిగా ఊటూరి ప్రదీప్, జనరల్ సెక్రటరీగా మన్నె భాస్కర్, కోశాధికారిగా గా గొల్లపల్లి శ్రీధర్,జాయింట్ సెక్రటరీగా పుల్లూరి దేవయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికలను సజావుగా నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఎల్ పి జి డీలర్ల సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి హరికృష్ణ రావు, జనరల్ సెక్రటరీ హరిచరణ్ రావు,పెద్దపల్లి జిల్లా ఎల్ పి జి డీలర్ల సంఘం అధ్యక్షులు తిరుకోవెల ప్రవీణ్ కుమార్, రామ్ రెడ్డి, కొండపల్లి సతీష్ లకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.



# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్‌లు దోహదపడతాయి

## - నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు గారు




మెట్ పల్లి : ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం) విద్యార్థులు భవిష్యత్ తరాలకు చెందిన శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీజేపీ సీనియర్ నేత ప్రముఖ వైద్యులు చిట్నేని రఘు గారు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ లో శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ పో కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన పలు సైన్స్ ప్రదర్శనలను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విధమైన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయం అన్నారు. ఇందులో దాదాపు 1000కి పైగా ప్రాజెక్టులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఆధునిక కాలంలో వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరింత ప్రోత్సహించాలని కోరారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో ప్రజలు మిడిమిడి నమ్మకాలను నమ్మకుండా నిరోధించడంలో ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. అదే విధంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ యాజమాన్యం 25 సంవత్సరాలుగా ఇక్కడి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనను అందిస్తున్నారన్నారు. జగిత్యాల జిల్లాలోనే నెంబర్ వన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా గుర్తింపు పొంది ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటను వేసిందన్నారు. ఇప్పటివరకు సుమారు రెండు వేలకు పైగా విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసించడం విశేషమని, ఇక్కడ చదువుకున్న వారిలో సుమారుగా 85 మంది విద్యార్థులు వైద్య వృత్తిలో, 100 వందమంది విద్యార్థులు ఇంజనీర్లుగా సేవలు అందిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లో కూడా ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఎంపికవడం చాలా గొప్ప విషయమని, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా మరో విద్యార్థి పనిచేస్తుండడం విశేషమని అన్నారు. అంతేకాకుండా అమెరికా, లండన్, జర్మనీలాంటి దేశాల్లో సైతం ఇక్కడి విద్యార్థులు వివిధ విభాగాల్లో పనిచేస్తుండడం హర్షణీయమన్నారు. ఇప్పటివరకు పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడం పాఠశాల యొక్క గుర్తింపును రెట్టింపు చేస్తుందని, భవిష్యత్తులో మరింతమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కాగా విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందన్నారు. సైన్స్ ఫేయిర్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ వెలికి వస్తుందన్నారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా పని చేయాలని, ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని, విద్యార్థులు ఇక్కడే కాకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇప్పటి నుంచే జీవితంలో పెద్ద పెద్ద గోల్స్ క్రియేట్ చేసుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఇప్పుడు కష్టపడి, ఇష్టపడి చదువుకుంటేనే భవిష్యత్తు బంగారు బాటవుతుందని, 25 సంవత్సరాలు ఇష్టపడి చదివితే మిగతా 75 సంవత్సరాలు మంచి జీవితాన్ని పొందవచ్చన్నారు. ఇతర రంగాల్లో విజయం సాధించిన వారిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను ఈజీగా సాధించవచ్చన్నారు. అనంతరం పాఠశాల నిర్వాహకులను నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు గారు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు.కాగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన నిత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు గారిని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారు, పాఠశాల వ్యవస్థాపకులు, మండల విద్యాధికారి మేకల చంద్ర శేఖర్, ప్రధానోపాధ్యాయులు వీ.బీ మహర్షి, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, న్యాయవాదిఆకుల ప్రవీణ్, నాయకులు జియా హుల్ హక్, మార్గం హన్మాండ్లు,అంగడిపురుషోత్తం,బర్ల రమేష్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి : ఏఎంఓ మల్లారెడ్డి

మంగపేట ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని ములుగు జిల్లా ఏఎంఓ మల్లారెడ్డి అన్నారు వాజేడు మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఏ ఎం ఓ పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని అన్నారు. నిజజీవితంలో విద్యార్థులకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉండాలని మల్లారెడ్డి అన్నారు విద్యార్థి దశలోనే సైన్స్ పై మక్కువ పెంచుకొని పూర్తిస్థాయిలో పాఠ్యాంశాలను చదువుతూ అదనంగా కావలసిన సమాచారాన్ని ఉపాధ్యాయులు, వార్తాపత్రికలు ,ఇంటర్నెట్ ద్వారా సేకరించి సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థుల కృషి ఉండాలని ఆయన అన్నారు.ఎగ్జిబిట్స్ తయారికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, కుమార్ బాబులను ఆయన అభినందించారు.



### ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలి ఎం ఈ ఓ తేజావత్ వెంకటేశ్వరరావు

విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలని ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. సివి. రామన్ సముద్రంపై ప్రయాణం చేస్తూ అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని కనుక్కొని ప్రపంచానికి తెలియజేశారని ఆయన అన్నారు మన చుట్టూ అనేక అంశాలు సైన్స్ తో ముడిపడి ఉంటాయని మనం వాటిని గుర్తించలేకపోతున్నామన్నారు ప్రతి విద్యార్థి చూసే అంశాలను శాస్త్రీయ దృక్పథంతో చూస్తే అందులో నిగూఢమైన సైన్స్ ఉందని దాన్ని వెలికి తీసి ప్రపంచానికి చాటి చెప్పే విధంగా ఆలోచన విధానం ఉండాలని వెంకటేశ్వరరావు అన్నారు. రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారని విద్యార్థులకు ఎంఈఓ తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులచే ఎగ్జిబిట్లు తయారు చేయడానికి ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

### విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి హెచ్ఎం ఆనందరావు

విద్యార్థుల ఆలోచనలు ఎప్పుడు స్థిమితంగా ఉండక మార్పు చెందుతూ ఉంటాయని వాటిని గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆలోచనలు ఉపయోగపడే అంశాల వైపు మళ్ళించి వారిని ప్రయోజకులు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది అని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని విపులీకరించి నోబెల్ బహుమతి పొందిన సివి రామన్ గురించి భౌతిక శాస్త్రంలో రామన్ చేసిన సేవల్ని ఆనందరావు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్ మల్లయ్య ఆనంద్ రవి కుమార్ బాబు ప్రభాకర్ రాజేష్ రాజ్యలక్ష్మి అమ్మాజీ రాని వస్య మండలంలోని వివిధ పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై సంక్షేమ బోర్డు వద్ద నిరసన

## - అదనపు కార్మిక కమిషనర్..ఉప కార్మిక కమిషనర్ లకు వినతిపత్రం



పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గత ఆరు నెలలుగా ఆన్‌లైన్ సేవలు పనిచేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరు కైలాసం అన్నారు.కార్మికుల సమస్యలపై శుక్రవారం హైదరాబాద్ లోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం అదనపు కార్మిక కమిషనర్ ఈ.గంగాధర్,ఉప కార్మిక కమిషనర్ శ్రీమతి ఎం.నీలమ్మలకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరు కైలాసం మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఆన్‌లైన్ సేవలు పనిచేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కార్మికులకు రావలసిన ప్రయోజనాలు అందడం లేదని,లేబర్ కార్డు రెన్యువల్ కూడా సాధ్యం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత ఆరు నెలలుగా రెన్యువల్ చేసుకోలేని కార్మికులకు ప్రత్యేక అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇటుక బట్టీలలో వలస కార్మికులు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని,ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని కైలాసం ఆరోపించారు.ఇటుక బట్టీల వద్దకు వెళ్లే అధికారం తమకు లేదని అధికారులు చెబుతున్నారని,దీనికి సంబంధించిన లేఖలను కూడా వినతిపత్రానికి జతచేసినట్లు తెలిపారు.ఆగస్టు14-2024న ఎండపల్లిలోని లక్ష్మీ గణపతి క్వారీలో యంగ్ కుందన్ కుమార్ (17) అనే వలస కార్మికుడు మృతి చెందాడని,ఆగస్టు 15న సుల్తానాబాద్‌లోని రాజారాణి గోదాంలో మరో వలస కార్మికుడు మృతి చెందాడని తెలిపారు.ఈ ఘటనలపై ఏఎల్ఓ,ఏసీఎల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.వారిపై చర్యలు తీసుకోవాలని,మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కన్నం లక్ష్మణ్,అల్వాల ప్రశాంత్,కరీంనగర్ జిల్లా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన నేషనల్ సైన్స్ దినోత్సవ కార్యక్రమం




మంగపేట ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

మండలంలో జడ్పీహెచ్ఎస్ రాజుపేటలో అత్యంత వైభవోపేతంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా ఏపిపిసి చైర్ పర్సన్ ఎర్రం సుమతి ప్రాజెక్టుల ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం సివి రామన్ ఫోటోకు పూలమాల తో నివాళులు అర్పించి ప్రారంభించారు భౌతిక రసాయన జీవ శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగమేళ ప్రాజెక్టుల మేళ అందరిని బాగా ఆకట్టుకోవడం జరిగింది. అదేవిధంగా అందరిని ఆకర్షితులను చేసే గొప్ప కార్యక్రమమైన 17 మంది నవీన శాస్త్రవేత్తలు వేషధారణలను ధరించి పాల్గొన్నారు.ఇది ప్రతి ఒక్కరిని ఆకర్షించడం జరిగింది. చక్కటి అద్భుతమైన ప్రాజెక్టులను తయారుచేసిన విద్యార్థులు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు శాస్త్రవేత్తల రూపాలను ధరించిన విద్యార్థులకు వారిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో శాస్త్ర విజ్ఞానం ఎంతో అద్భుతంగా ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా ఆకట్టుకుంటుందన్నారు. అదేవిధంగా ప్రపం చాన్ని మన భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ రూపంలో సవరయ్య రూపంలో కూడా అద్భుతాలు సృష్టించడం జరిగిందన్నారు. మన భారతీయ వైజ్ఞానిక పరంపరలో ఎంతోమంది శాస్త్రవేత్తలు భారతదేశం గురుస్థానంలో ఉండి ప్రపంచానికే అనేక రకాల శాస్త్రీయ నైపుణ్యాలను అందించడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థులను శాస్త్రవేత్తల రూపాలలో తయారుచేసిన ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రాజెక్టులు తయారుచేసిన మరియు ఎస్సే రైటింగ్ లో పాల్గొన్న క్విజ్ కాంపిటీషన్లో పాల్గొన్న ఉపన్యాస పోటీలలో పాల్గొన్న గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతులు అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాగమణి, జీఎస్ఎన్ ప్రసాద్, జమున, పావని, నారాయణ,గణేష్, రాజ్యలక్ష్మి,రామారావు, గడ్డం శ్రీనివాస్, పద్మ, ,ప్రవీణ్, గుండారపు శ్రీనివాస్, పోషన్న, రాజయ్య, అల్లెం శ్రీనివాస్,మహాదేవి, సుజాత, సురేందర్ పాల్గొన్నారు.

# పద్మశాలీల హక్కుల సాధనకు సమర శంఖం

## - మార్చి 9న చలో హైదరాబాద్ - 17వ పద్మశాలి మహాసభ కరపత్రాల ఆవిష్కరణ

## - పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో హక్కుల సాధన పై దిశానిర్దేశం

పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పట్టణం లోని ఆర్అర్ గార్డెన్‌లో శుక్రవారం పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. సంఘం నాయకులు బూర్ల లక్ష్మీనారాయణ,వాసాల నీలయ్య సంయుక్త అధ్యక్షతన జరిగిన ఈ సభలో పద్మశాలి సంఘం బలోపేతం,హక్కుల సాధనపై ప్రముఖంగా చర్చించారు.ఈ సందర్భంగా బూర్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు కర్ర ఎవరి చేతిలో ఉంటే వారిదే పెత్తనం అనే ధోరణితో నడుస్తున్నాయని విమర్శించారు.చట్టసభల్లో తమ హక్కుల కోసం మేమెంతో మాకు అంత అనే నినాదంతో పోరాడాలని సంఘ నాయకులకు పిలుపునిచ్చారు.గడ్డం జగన్నాథం మాట్లాడుతూ 1921లోనే అఖిల భారత పద్మశాలి సంఘం స్థాపించబడిందని,సంఘం బలోపేతానికి వివిధ యూనిట్లు ఏర్పాటు చేశామని తెలిపారు.కుల బాంధవులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో పద్మశాలి సంఘం శక్తిని చాటాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.పార్టీలకు అతీతంగా మనమంతా పద్మశాలులం అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ నినాదంతో ఎక్కువ స్థానాలు గెలవాలని ఆకాంక్షించారు.మార్చి 9న జరగబోయే సంఘం మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి మాట్లాడుతూ మార్చి 9న హైదరాబాద్‌లో 17వ పద్మశాలి మహాసభ,8వ తెలంగాణ ప్రాంత మహాసభలు జరుగుతాయని, కులబాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి కుల సంఘంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్,దాసరి ఉష,గుండేటి రాజేష్,గ్యాజంగి లక్ష్మణ్,బూర్ల లక్ష్మీనారాయణ,డీవీఎస్ మూర్తి,వేముల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఉచితంగా పెన్నులు పరీక్ష ప్యాడులు పంపిణీ..



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 28(ప్రజాకలం ప్రతినిధి) మండలం లోని డబ్బా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డబ్బా గ్రామ యువకులు. కోటి శ్రీనివాస్. మా డబ్బా గ్రామ పిల్లల కోసం సేవా భావం తో ఉచితంగా పెన్నులు, పరీక్ష ప్యాడులు అందజేశారు వీరి మిత్ర బృందం పొట్టి నవీన్. సమ్మెట నితీష్. పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ తనుగుల రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్. లింగం పెల్లి లక్ష్మి ,ఉపాధ్యాయులు మండలోజు అశోక్ , అల్లకట్టు సత్యనారాయణ , చిలుముల రాజేష్ , ఆడెపు నరేష్ అల్లాడి హరి ప్రసాద్, బొల్లు శంకర్.వేముల నర్సయ్య గారు విద్యార్థి ని విద్యార్థులు పాల్గొన్నారు

# గాయత్రి సేవా సమితి అన్నదానం



పెద్దపల్లి,ఫిబ్రవరి28:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పట్టణం లోని జెండా చౌరస్తా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అమావాస్య అన్న ప్రసాదం కార్యక్రమంలో భాగంగా 21వ మాసం సందర్భంగా దాతలు రేణికుంట భాస్కర్-స్రవంతి అమ్మ-నాన్న జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు నిర్వహించినట్లు తెలిపారు.గత 20 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గాయత్రి సేవా సమితి సభ్యులు కాసనగొట్టు వినయ్,రావికంటి రాజు,చిట్టిమల్ల రవి,పైడ నరేందర్,ముస్త్యాల ప్రదీప్,బొల్లం శ్రీనివాస్, కటకం సత్యనారాయణ,నాగమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ కుర్చీల వితరణ

గొల్లపెల్లి ఫిబ్రవరి 28 ప్రజకలం ప్రతినిధి మండలంలోని రాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు,గ్రామానికి చెందిన నెమారు గోముల విద్యాసాగర్ రావు కుమారుడు శ్రీ నే మారుగోముల సందీప్ రావు పాఠశాలకు మైక్ సెట్ ,చైర్స్ కోసం 30000/- రూపాయలను బహుకరించారు. ఈ డబ్బులను వీరితాత నేమారుగోముల రంగారావు ద్వారా ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ కు అందజేశారు ఈ కార్యక్రమంలో కే కాంతారావు, డీలర్ మల్లేశం ఉపాధ్యాయులు ఏ .నరేందర్, సిహెచ్చి శ్రీనివాసరావు ,బీ. జగన్మోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

ప్రశ్నా పత్రాల తరలింపు పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలి
పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదు
మార్చి 31 వరకు ఎల్.ఆర్.ఎస్ చేసుకుంటే రుసుములో 25% రాయితీ
సబ్ రిజిస్టర్ లు ఎల్ఆర్ఎస్ కింద నూతన దరఖాస్తులు స్వీకరించాలి
ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

జగిత్యాల ఫిబ్రవరి 28 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదనపు ఎస్పి భీమ్ రావు ల తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చ్ 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డ్ లను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసి లోపలికి అనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,ఎల్.ఆర్.ఎస్ -2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మార్చి 5,2025 నుంచి మార్చి 25, 2025 వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు.ఇంటర్ పరీక్షలు ఉ. 9.00 నుండి మ.12.00 వరకు పరీక్షలు జరుగుతాయని, ఇంటర్ మొదటి సంవత్సరం లో 7073 మంది, రెండవ సంవత్సరం లో 7377 మొత్తం 14450 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఇందుకు గాను 28 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 27369 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అందులో 1714 దరఖాస్తులు ప్రాసెస్ చేయబడి నవని ఇంకను 22519 దరఖాస్తులు పెండింగ్లోగలవని తెలిపినారు. ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి నారాయణ , జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఆర్డీవోలు జివాకర్ రెడ్డి శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## స్పెషల్ డ్రైవ్ ద్వారా స్కానింగ్ కేంద్రాల తనిఖీ

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ ద్వారా తనిఖీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ,గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం-1994 పరిధిలోని జిల్లా సలహా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలను ప్రత్యేక బృందం ద్వారా తనిఖీ చేస్తామని తెలిపారు.ప్రత్యేక బృందంలో గైనకాలజిస్ట్,ప్రోగ్రాం అధికారి,మహిళా తహసీల్దార్,మహిళా పోలీస్ అధికారి,సఖి కన్సల్టెంట్,డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉంటారని చెప్పారు.గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ,పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి,చేయించుకున్న వారికి,అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష,పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.స్కానింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్,ధరల పట్టిక,సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని,ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి పంపాలని,లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని,పుట్టబోయే బిడ్డ ఆడ,మగ అని చెప్పకూడదని బోర్డులు స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించాలని అన్నారు.జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను కూడా పరిశీలించి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో లేదో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ తెలిపారు.ఎక్కువగా అబార్షన్లు జరిగే ఆసుపత్రులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని,డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఐ.ఆర్.సి.ఎస్.జిల్లా కన్వీనర్ కావేటి రాజగోపాల్,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్,పి.ఓ.ఎంహెచ్.ఎన్ డాక్టర్ బి.వాణిశ్రీ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీశైలం సొరంగం సహాయక చర్యల్లో పాల్గొన్న సింగరేణి ఆర్జీ-1 బృందం..



### – జిఎం డి.లలిత్ కుమార్

శ్రీశైలం : ఎస్.ఎల్.బీసీ సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనేందుకు సింగరేణి రామగుండం ఏరియా 1 బృందం జిఎం కార్యాలయం నుండి బయలుదేరి వెళ్లారు. ప్రమాద ఘటన జరిగిన వెంటనే సింగరేణి సీఅండ్ఎండీ ఎన్.బలరాం ఐ.ఆర్.ఎస్ ఆదేశాల మేరకు రేస్క్యు టిం, ఉద్యోగుల టీం లను వెంటనే సహాయక చర్యలలో పాల్గొనుటకు ఆదేశాలు జారి చేశారు. ఇందులో భాగంగా ఆర్జీ.1 ఏరియా నుండి 30 మంది జి.డి.కే 1,3 మరియు జి.డి.కే.2,2ఎ ఇంక్లైన్ నుండి ఉద్యోగుల బృందంను శ్రీశైలం ఎస్.ఎల్.బీసీ సొరంగం సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఆర్.జి 1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ అధ్వర్యంలో జిఎం కార్యాలయం నుండి బస్ లో శ్రీశైలం ఎస్ఎల్బీసీ టన్నల్ వద్దకు బయలుదేరటం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సహాయక పనులల్లో పాల్గొనడానికి వెళుతున్న రామగుండం ఏరియా-1 ఉద్యోగులను ముందుగా అభినందించారు, సహాయక చర్యలలో పాల్గొనే ఉద్యోగులు రక్షణతో పనులను నిర్వహించాలని, రేస్క్యు అధికారులు, సూపర్ వైజర్ల పర్యవేక్షణలో రేస్క్యు ఆపరేషన్ లో పాల్గొనాలని తెలిపారు. ఇది ఒక గొప్ప అవకాశం అని ఇట్టి ఆపరేషన్ లో పాల్గొంటున్న వారిని అభినందిస్తూ, ప్రశంశా పత్రంతో అభినందించటం జరుగుతుందని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, సంక్షేమ అధికారులు గణేష్, ఇక్బాల్ షరీఫ్ పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి..

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

గోదావరిఖని, ఫిబ్రవరి 28:(ప్రజాకాలం ప్రతినిధి)

పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సైని శుక్రవారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సైని వారి కుటుంబ సభ్యులను శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన ట్రాఫిక్ ఏ ఎస్సై వి.వెంకటేశ్వర్లు1989 సంవత్సరంలో పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా ఎంపికై అంచెలంచెలుగా ఎదిగి ఏ ఎస్సైగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో 35 సంవత్సరాల,7 నెలల,12 రోజులు విధులు విజయవంతంగా నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందారు.ఈ సందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి ఉద్యోగ విరమణ పొందుతున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలకు సేవ చేయడానికి,పోలీస్ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని,వారి తోడ్పాటు వల్లే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి సూచించారు.ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని



ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్నా కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.పదవీ విరమణ పొందిన అధికారిని ప్రభుత్వ వాహ నంలో ఇంటి వరకు సాగనంపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,సూపరింటెండెంట్ సంధ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్,మల్లేశం, సంపత్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం,స్వామి,పదవీ విరమణ పొందిన అధికారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేజిక్ రాజాకు పీసీ సర్కార్ మెమోరియల్ అవార్డ్..

గోదావరిఖని, ఫిబ్రవరి 28: (ప్రజా కలం ప్రతినిధి)

ఇంద్రజాలికులు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను మరో అవార్డు వరించింది. ఇప్పటికే లెక్కకు మిక్కిలి అవార్డులు.. సన్మానాలు-సత్కారాలు అందుకున్న మేజిక్ రాజా ఖాతాలో మరో అవార్డు చేరింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఇంద్రజాలికునిగా, కవిగా, వ్యాఖ్యాతగా, నటుడిగా, వెంట్రిలాక్విస్ట్ గా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ప్రతిభ కనబరుస్తూ.. ఇంద్రజాల రంగానికి విశిష్ట సేవలు అందించినందుకుగాను అతిథులు మేజిక్ రాజాను గజమాలతో ఘనంగా సన్మానించి, పీసీ సర్కార్ (సీనియర్) మెమోరియల్ అవార్డును అందజేశారు. ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికులు పిసి సర్కార్ (సీనియర్) జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో ఆర్కే వండర్ వరల్డ్, తెలంగాణ మేజిక్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో గురువారం రాత్రి అత్యంత ఘనంగా నిర్వహించిన వరల్డ్ మెజీషియన్స్ డే వేడుకలలో..హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద, ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ఇంద్రజాలికులు బీవీ పట్టాభిరాం, మేజిక్ స్టార్ బోస్, సీవీ రమణ, మర్రి రమేష్, స్టిక్ మనోహర్, నాగేశ్వర్ రావు, జీ.రఘుబాబు, డా. రమ్యశ్రీ, ఆంజనేయులు, కళ్యాణ్, ఫణిమాధవ్ కస్తూరి తదితరులు మేజిక్ రాజాను గజమాలతో ఘనంగా సన్మానించి, పీసీ సర్కార్ (సీనియర్) మెమోరియల్ అవార్డ్ ను అందజేసి, అభినందించారు. కాగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో పలువురు ప్రతిభావంతులు, సీనియర్ ఇంద్రజాలికులను ఈ అవార్డుకు ఎంపిక చేయగా గోదావరిఖనికి చెందిన మేజిక్ రాజాకు చోటుదక్కడం విశేషం. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ.. భారతీయ ఇంద్రజాలాన్ని అంతర్జాతీయ వేదికపై సగర్వంగా నిలిపిన పీసీ సర్కార్ (సీనియర్) పేరిట అవార్డును అందుకోవడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. కాగా రాజా అవార్డును అందుకోవడం పట్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, రామగుండం ఏరియా యూ ట్యూబర్స్ అసోసియేషన్, గోదావరి సరిగమలు సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.






## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏసిజిఈ

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 28: మర్చి నెలలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా శుక్రవారం రోజున బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ (ఏసిజిఈ) గంగాధర్ పరిశీలించారు. సి ఎస్, డి ఓ గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డికి సూచించారు. పరీక్ష కేంద్రం లో ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం లో భాగంగా జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు

## చిల్వకోడూరు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు



గొల్లపెల్లి ఫిబ్రవరి 28ప్రజాకలం ప్రతినిధి గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా రామలింగేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి సహకారంతో గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా వాటిని ధర్మపురి సిఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి, గొల్లపల్లి ఎస్ఐ చిర్ర సతీష్ సీసీ కెమెరాలను ప్రారంభించారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులను శాలువా తో సత్కరించారు

## మాస్టి కులస్తులను ఎస్సీ గ్రూపు 'ఏ' లో చేర్చడం హర్షనీయం

- మాస్టి కులస్తుల రాష్ట్ర అధ్యక్షుడు దంతనపల్లి చిన్నస్వామి



కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి 28:(ప్రజా కలం ప్రతినిధి)మాస్టి కులస్తులను ఎస్సీ 'ఏ' గ్రూపులో చేర్చడం హర్షనీయమని మాస్టి కులస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దంతనపల్లి చిన్న స్వామి అన్నారు.శుక్రవారం ఆయన హైదరాబాదులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో సమావేశమై తమ కులానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు ఆయన తెలిపారు.తమ వెనుకబాటుతనాన్ని,సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తమను ఎస్సీ 'ఏ' గ్రూపులో చేర్చడానికి విశేషంగా కృషి చేసిన మందకృష్ణ మాదిగకు ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దర్శనం వెంకటయ్య,ఉపాధ్యక్షులు బుద్దుల స్వామి,ఇటికాల మహేందర్,జోనల్ ఇంచార్జ్ ముద్దుల రాజశేఖర్,సాంస్కృతిక విభాగం ఇంచార్జ్ ముద్దుల శంకర్,మీడియా సెల్ ఇంచార్జ్ ఇటికాల యాదగిరి,నాయకులు బత్తిని సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గారంలో మీట్ ది సైంటిస్ట్

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 28: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుగ్గారంలో మీట్ ది సైంటిస్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అమెరికాలో ఉంటున్న శాస్త్రవేత్త డాక్టర్ జన్మంచి కృష్ణమూర్తి విద్యార్థులతో ఆన్ లైన్ ద్వారా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రీసైక్లింగ్ యొక్క ఉపయోగం, పరిసరాల పరిశుభ్రత లో యువత మరియు విద్యార్థుల పాత్ర అనే విషయంపై మాట్లాడారు. వ్యర్థ పదార్థాలను తిరిగి ఏ విధంగా ఉపయోగించ వచ్చు అనే విషయం గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. పరిసరాల పరిశుభ్రతను పాటించడంలో ప్రతి విద్యార్థి తన వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## చిన్నారి బాలమణిని ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

కార్యక్రమానికి పలువురు నాయకులు హాజరు



తల్లాడ ఫిబ్రవరి 28, (ప్రజాకలం న్యూస్ ):

మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చిట్టెం రామారావు ప్రమీల దంపతుల కుమార్తె చిరంజీవి చిట్టెం బాలమణి పుష్పాలంకరణ వేడుక శుక్రవారం అన్నారుగూడెం గ్రామంలో స్థానిక మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఎంతో వైభవంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సొసైటీ చైర్మన్ వీర మోహనరెడ్డి,మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి నరసింహారావు,బీసీ యువజన నాయకులు చిట్టెం నరసింహారావు, గోపిశెట్టి నాగేశ్వరరావు, భవాని,నరసింహారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## పలు రాష్ట్రాల దేవాలయాల్లో పూజలు చేసిన కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు




తల్లాడ ఫిబ్రవరి 28 ప్రజాక లం న్యూస్):

మ్మంజిల్లా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన జీడిమళ్ళ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులు తీర్థయాత్రలు చేపట్టారు. గత నాలుగు రోజులుగా దేశంలోని పేరుగాంచిన పుణ్యక్షేత్రాలను సందర్శించారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని పేరుగాంచిన దేవాలయాలను సందర్శించి పూజలు చేశారు. యాదాద్రిలోని నరసింహ స్వామి వారిని, కుంభమేళాలో పుణ్యస్నానాలు, కాశీలోని శివుడుని, అయోధ్యలో రామ మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన సతీమణి నాగమణితోపాటు చిన్నారులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుంభమేళాలో ప్రత్యేక స్నానాలు ఆచరించి దేవాలయాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. గత వారం రోజులుగా తీర్థయాత్రలు ముగించుకొని శనివారం స్వగ్రామానికి రానున్నారు.

## ఎంపీడీవో చంద్రమౌళిని సన్మానించిన జర్నలిస్టులు

తల్లాడ, ఫిబ్రవరి 28 ( ప్రజా కలం న్యూస్): తల్లాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన మిట్టకోల చంద్రమౌళిని తల్లాడ జర్నలిస్టులు సన్మానించారు. శుక్రవారం సన్మానం మహోత్సవం కార్యక్రమంలో ఎంపీడీవో దంపతులను శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి బహుదూర్, దాసరి శ్రీనివాసరావు, గొడ్ల బాబురావు, గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్ ఉన్నారు.



## కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఫేర్వెల్ డే హంగామా..

- ఎడ్యుకేషన్ బిల్డ్స్ బ్యూటిఫుల్ లైఫ్ - గురువు చెప్పే పాఠాలు భవిష్యత్తు పునాదులు
- ఫేర్ వెల్ ప్రతి విద్యార్థికి మధుర అనుభూతి - ఇంటర్ సక్సెస్ ఉన్నత చదువులకు ఓపెన్ ఛాలెంజ్
- గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్







గోదావరిఖని, ఫిబ్రవరి 28: (ప్రజా కలం ప్రతినిధి)

ఎడ్యుకేషన్ బిల్డ్స్ బ్యూటిఫుల్ లైఫ్ అని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) మడత రమేష్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖనిలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో "ఫ్లెడ్లింగ్ ఫెస్ట్ 2025" పేరిట చేపట్టిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఫేర్ వెల్ పార్టీకి ఆ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ గురువు, ప్రస్తుత గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మొదటి సంవత్సరంలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రజెంటేషన్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ లో రాష్ట్రస్థాయి మార్కులను సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సైతం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ.. గురువు చెప్పే పాఠాలు ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్తుకు పునాదులు అని తెలిపారు. విద్యార్థి జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే ప్రథమ లక్ష్యమైన చదువుపై ఫోకస్ పెట్టి అత్యధిక మార్కులు సంపాదించి ఉన్నతమైన స్థానంలో స్థిరపడాలి అని సూచించారు. ఫేర్ వెల్ ప్రతి విద్యార్థికి ఒక మధుర అనుభూతి అని తెలిపారు. తన స్టూడెంట్ లైఫ్ లో ఇలాంటి పార్టీలలో ఎన్నో సార్లు ఆనంద క్షణాలను పొందినట్లు ఆనాటి జ్ఞాపకాలను సభా సాక్షిగా విద్యార్థినీ విద్యార్థులతో నెమరు వేసుకున్నారు. ఇంటర్ సక్సెస్ ఉన్నత చదువులకు ఓపెన్ ఛాలెంజ్ అని అన్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చి సమాజంలో వారికి గొప్ప పేరు తీసుకురావాలి అని సూచనలను చేశారు. అనంతరం కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్ కార్యక్రమం ముఖ్య అతిథి ఏసీపీని ఘనంగా శాలువాతో సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రంలోని అద్భుతమైన వాక్యాలను తన మాటల ద్వారా క్లుప్తంగా ఆనంద నయనాలతో చదివి వినిపించారు. తనకి తన గురువు అయిన ఏసీపీ రమేష్ ఇన్స్పిరేషన్ అని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తన గురువు ఏసీపీకి సాష్టాంగ నమస్కారం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాను ఎలాంటి కష్టనష్టాలకైనా సిద్ధంగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ వేడుకలలో విద్యార్థినీ, విద్యార్థులు ఆడి పాడి కేరింతలతో మధుర అనుభూతులను తమ తమ సెల్ ఫోన్ లలో సెల్ఫీల ద్వారా చిత్రీకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ ఎస్.తిరుపతి రెడ్డి, లెక్చరర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, పోషక మహాశయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ
- రంజాన్ మాసం ఏర్పాట్ల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,ఫిబ్రవరి 28:(ప్రజాకలం ప్రతినిధి)ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు డి వేణు,జె.అరుణ శ్రీ లతోలి కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.షాపులను 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు.గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు.మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు.ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని,ఏదైనా మసీదు దగ్గర త్రాగు నీటి సరఫరా,విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని కలెక్టర్ కోరారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు.పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని,ప్రతి మసీదు వద్ద పార్కింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.మసీదు సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి,డి సి ఎస్ ఓ రాజేందర్,డిపిఓ వీర బుచ్చయ్య,ఏసీపి కృష్ణ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచనలతోనే ఆవిష్కరణలు

యస్.బి.ఐ.టి. లో జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిథిగా హాజరయిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్ )

నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కప్పుడు ఆలోచనలతోనే ఆవిష్కరణలు అయ్యాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని అన్నారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్దిస్తుందని కలెక్టర్ తెలిపారు. మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందునుంచి ఉద్భవించే అద్భుతాలని ఆయన అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ, ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవనవిధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.జిల్లాస్థాయిలో 10




కళాశాలలు పాల్గొనగా, 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లు పాజెక్ట్ మేనేజర్ బి. బాలు ప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ ని రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్, బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలు ప్రవరాఖ్య, హెడొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి డా. స్ఫూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళ గూడెంలో కోమటి నారాయణకు నివాళులర్పించిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్



పాలేరు ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్) ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని శుక్రవారం మంగళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటి నారాయణ గుండెపోటుతో మరణించగా.కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మృతుడి భార్య, కుటుంబ సభ్యులు శివయ్య, వెంకట నరసయ్య తదితరులను ఓదార్చి.. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తొలినుంచి కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగా పనిచేసిన మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కొప్పుల చిన్న వెంకటయ్య, కన్నేటి అనిల్, కొప్పుల నాగేశ్వర రావు, పాతూరి మోహన్, దుర్గం కోటి తుపాకుల వెంకన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ ను కలిసి వినతి పత్రం అందించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా రెవిన్యూ ఆఫీస్ స్లీపర్స్




ఖమ్మం ఫిబ్రవరి 28( ప్రజా కణం న్యూస్ ) ఉమ్మడి ఖమ్మం జిల్లా లో రెవిన్యూ ఆఫీసులో పనిచేస్తున్న గత 30 సంవత్సరాలుగా ఆఫీసులు ఉడుస్తూ సేవలు చేస్తున్నాం అయినా కనికారం లేదు గతంలో 4000 వేల రూపాయల వేతనం ఇచ్చేవారు . ప్రస్తుతం 2000 వేల రూపాయలు ఇస్తున్నారు . ఈ 2000 కూడా 9 నెలలుగా ఇవ్వడం లేదు అంటూ హైదరాబాద్ తెలంగాణ జన సమితి నాంపల్లి ఆఫీసు కు వెళ్లి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులును కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా వారు రెవిన్యూ మినిస్టర్ తోటి మరియు గవర్నమెంట్ తోటి మీ జీతాలు మీ ఉద్యోగ భద్రత గురించి మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ వి.బాబు , రాష్ట్ర నాయకులు రామనాథం , జిల్లా నాయకులు రవి , నాగేశ్వరావు , రెవిన్యూ స్లీపర్సు పొన్నపల్లి సుగుణ , తంబళ్ల అరుణ , ఎస్ కే మదర్ , బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలి..

అన్నారుగూడెం అవగాహన సదస్సులో మురళీమోహన్ రావు

తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా కలం న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ తల్లాడ శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసిబి నాభార్డు కౌన్సిలర్ మురళి మోహన్ రావు బ్యాంకులో ఇన్సూరెన్స్ ల పై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంక్ అకౌంట్, ఏటీఎం, సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, పొదుపు చేసుకోవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా బ్యాంకు నుంచి వచ్చే రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీటి సంఘం మాజీ అధ్యక్షులు మారెళ్ళ లక్ష్మణరావు, ధారా విష్ణు మోహన్ రావు, దారా శ్రీనివాసరావు, ఆపతి రామయ్య, గోగుల నరసింహారావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



## పెళ్లి చేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసిన అతనిపై కేసు నమోదు

### ఎస్సై కూచిపూడి జగదీష్.

పాలేరు ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్)

తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొమ్ము శ్రావణి D/o ఉపేందర్, వయస్సు 25 సంవత్సరాలు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం.. కొమ్ము శ్రావణి కి గత



నాలుగు సంవత్సరాల క్రితం వివాహం అయినది. వివాహమైన 16 రోజులకే తన భర్త వేరే మహిళతో వెళ్ళిపోవడంతో తన తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నది. గత రెండు సంవత్సరాలుగా ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు గ్రామానికి చెందిన తన మేనత్త కొడుకైనా చిర్రా మహేష్ తమ ఇంటికి వస్తూ పోతూ ఉండేవాడని, నువ్వంటే ఇష్టమని,నిన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి నన్ను శారీరకంగా వాడుకొని గర్భవతిని చేసి, పాప పుట్టిన తర్వాత నీకు నాకు ఎటువంటి సంబంధం లేదని, ఆ పాప నాకు పుట్టలేదని చెబుతున్నాడని తెలిపింది. మూడు నెలల పాపను తీసుకుని మహేష్ ఇంటికి వెళ్ళగా, మహేష్, అతని తల్లిదండ్రులు, చెల్లెలు అందరూ కలిసి నువ్వు మా ఇంటికి రావద్దు.వస్తే నిన్ను చంపుతామని బెదిరించారు. కావున నన్ను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన చిర్రా మహేష్, అతని కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్య తీసుకుని నాకు న్యాయం చేయగలరని ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్.

## కూసుమంచి విద్యా వికాస్ లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



పాలేరు ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్)

శాస్త్ర,సాంకేతిక రంగాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలను విద్యార్థులు ఎప్పటికప్పుడు ఆకళింపు చేసుకుంటూ ఉండాలని,అప్పుడే ఉన్నతంగా రాణించగలుగుతారని ప్రిన్సిపాల్ దార సోనియా అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలోని విద్యా వికాస్ విద్యానికేతన్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శన ద్వారా విద్యార్థుల్లో టెక్నాలజీ పట్ల ఆసక్తి పెరిగి భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు,మనో వికాసానికి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడుతాయని ఆమె వివరించారు.దీనిలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాల ప్రాజెక్ట్ వర్క్‌ను సొంతంగా తయారు చేసి,ప్రదర్శనలో వాటి పనితీరును తోటి విద్యార్థులు,తల్లిదండ్రులకు,అతిథులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు శిజా డాన్,వెంకటరమణ,ఉషశ్రీ,సరిత,ఉషారాణి,సునీత,సుకన్య,హసీనా,నాగలక్ష్మి,తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన లేని ప్రభుత్వ పాఠశాల...!!

వికారాబాద్ మర్చి 01(ప్రజాకలం ప్రతినిధి )

ప్రభుత్వ కొలువును నిర్వహిస్తూ గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదు. సరైన విధంగా విధులు నిర్వహించకపోవడం




తో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు.నవాబుపేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద ప్రాథమిక పాఠశాల మధ్యాహ్నం 2:50నిమిషాలకే తాళం వేసి వెళ్లిపోయారు.ఇట్టివిషయం మండల విద్యాధికారి అబ్దుల్ రెహామాన్ ను అలాగే పాఠశాల ఉపాధ్యాయిని వివరాన కోరగా.. ఇద్దరు పొంతనలేని సమాధానాలు చెప్పకొచ్చారు. పాఠశాలకు సంబంధించిన బ్యాంకు పనిమీద స్కూల్ పనిమీద వెళ్లాను ఎంఈఓ గదగ్గర పర్మిషన్ తీసుకున్నానని ఉపాధ్యాయుడు చెబితే.. ఎంఈఓ మాత్రం స్కూల్ పని కోసం నా దగ్గర గంట పర్మిషన్ తీసుకొని వెళ్ళాడు. ఆ సమయంలో వేరే వ్యక్తిని నియమించడం జరిగిందని ఎంఈఓ చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఒక గంట ముందే కదా వెళ్ళింది నష్టమేం జరిగిందని గంట పని కోసం ఏ ఉపాధ్యాయిని పెట్టాలి, స్కూల్ పని మీదనే పోయాడు కదా పడే కొట్టడానికి కాదుగా అని ఎంఈఓ మాట్లాడడం అది చూసి చూడనట్టుగా వదిలేయాలని చెప్పుకొచ్చారు కానీ మధ్యాహ్నం రెండు గంటల 50 నిమిషాలకే పాఠశాల తాళం వేసి ఉంది. దీనిపై గ్రామ ప్రజల తీవ్ర వ్యతిరేకత తెలిపారు.

## అధికారులు ఎంపీడీవో చంద్ర మౌళిని స్ఫూర్తిగా తీసుకోవాలి : జడ్పీసీఈవో దీక్షిత రైనా

తల్లాడ, ఫిబ్రవరి 28 (ప్రజా కలం న్యూస్): విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయడం ఆనందంగా ఉందని జడ్పీ సీఈవో దీక్షిత రైనా అన్నారు. శుక్రవారం తల్లాడలో ఎంపీడీవో చంద్రమౌళి ఉద్యోగ విరమణ



సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తోటి ఉద్యోగస్తులను సమన్వయం చేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ వారి మన్నలను పొందటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ సన్నాసయ్య, పలువురు జిల్లా ఉన్నతాధికారులు ఎంపీడీవో దంపతులను శాలువాలతో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా మాజీ ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఎంపీడీవో చంద్రమౌళి మాట్లాడుతూ ఇన్నాళ్లు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వవైభవం రానున్న గురుపాదగుట్ట శివాలయం

### - గతమెంతో ఘనం... ప్రస్తుతం మళ్లీ ఆదరణకు నోచుకోనున్న శివాలయం
### - నేటినుండి ఉత్సవాలు ప్రారంభం - ఈ నెల 2న కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు



పెద్దశంకరంపేట : ఒకవెలుగు వెలిగి నిత్యపూ జలందుకున్న పెద్దశంకరంపేట పట్టణానికి సమీపంలో ఉన్న గురుపాదగుట్టపై గల శివాలయం నిరాదనకు గురై ప్రస్తుతం మళ్లీ పూర్వవైభవం రానున్నడంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలనాడు ఎంతో పేరు ప్రఖ్యాతిలు గడించిన ఈదేవాలయం దూపదీప నైవేద్యాలకు నోచుకోకుండా పోవడంతో పట్టణానికి చెందిన ఆలయ ధరకర్త బల్రాం సంగమేశ్వర్ ముందుకువచ్చి 35 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి ఆలయానికి పూర్వవైభవం తీసుకవస్తున్నాడు. దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆలయం ఇప్పటి వరకు శిథిలావస్థలో ఉంది. గత 35 ఏళ్ల క్రితం ఇక్కడి శివాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా జాతర, బండ్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగాయి. కాక్రమేనా ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయం, పక్కనే ఉన్న మండపం, ఆంజనేయ ఆలయం, నూతనంగా నిర్మిస్తున్న నగేంద్రుడు, నవగ్రహ ప్రతిష్ట, ద్వజస్థంబ ప్రతిష్ట కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. 35 ఏళ్ల తర్వాత శివరాత్రి ఉత్సవలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 1న పుణ్యహ వచనం, రుద్రాభిషేకం, ఆకుల పూజ, అన్నపూజ, ఈనెల 2న పార్వతీ, పరమేశ్వరుల కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు, అమ్మవారికి ఓడిబియ్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కట్టమైసమ్మ గురుపాదగుట్ట ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మళ్లీ ఈఆలయం పునరుద్ధరణ కావడంతో ఈఏడాది ఉత్సవాలు వైభవంగా నిర్వహించెందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు తెలిపారు...

ఆలయ చరిత్ర

పూర్వీకుల కథనం ప్రకారం దాదాపు మూడు దశాబ్దాల క్రితం పట్టణంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న జంగమయ్యకు పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవాలనే ఆలోచన వచ్చింది. పెద్దశంకరంపేట పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో జంగమయ్య తపస్సు చేయాలనుకున్నాడు. ఈ అటవీ ప్రాంతంలోనే చెరువు ఉండటంతో ప్రతీరోజు స్నానమాచరించి ఒకగుట్టపై జంగమయ్య పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం తపస్సుచేశాడు. ఓ షావుకారు ఒక శివాలయం ధ్యానం కోసం ఓమండపాన్ని నిర్మించారు. ఆ విధంగా శివాలయం నిర్మితమవుతున్న సమయంలో జంగమయ్య (గురుపాదప్ప) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్లో ఉన్న తనబంధు వర్గాన్ని ఆలయ నిర్మాణం విషయం తెలిసి పిలుపించుకున్నారు. శావార్చన కోసం నిరుపేద జంగమయ్యను పూజారిగా నియమించి ధూపదీప నైవేద్యం కోసం కొంత డబ్బు కెటాయించారు. గురుపాదప్ప ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆలయ న్విహణను ఆయన కుమారుడు హిమగిరి మహారాజ్కు అప్పగించి ఆయన అక్కడే జీవసమాధి చేసుకున్నారు. ఈసమయంలో పెద్దశంకరంపేటను పాలిస్తున్న రాణిశంకరమ్మ ఈప్రాంతాన్ని సందర్శించి ఇక్కడి నుండి పట్టణంలో ఉన్న రాణి శంకరమ్మ గడికోటకు సొరంగమార్గం ఏర్పాటు చేసుకుంది. పేరుగాంచిన గురుపాదప్ప ఆలయంలో ప్రతీ శివరాత్రికి ఉత్సవాలు, తిరునాళ్లు, జాతర ఉత్సవాలు నిర్వహించేవారు. ఆ పిమ్మట ఈఆలయం రానురాను మరుగున పడటంతో పట్టించుకునేవారు కరువయ్యారు.

గురుపాదగుట్టకు పూర్వవైభవం

సుమారు 35 సంవత్సరాల క్రితం మరుగున పడ్డ జాతర, బండ్ల ఉత్సవాలు ఈ సంవత్సరం నిర్వహించెందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ముందుకువచ్చారు. అధ్యాత్మిక నిలయమైన గురుపాదగుట్ట దేవాలయంతో పాటు కట్టమైసమ్మ ఆలయం ఉండటంతో ప్రజలు ఆదివారం విందు భోజనాలు ఎక్కువ సంఖ్యలో చేసుకుంటారు. ఈ ప్రాంతంలో ప్రజల కొంగుబంగారమైన కట్టమైసమ్మ తల్లి కొలువై ఉండటంతో పట్టణ ప్రజలు, శుక్ర, ఆది, మంగళ వారం విందు భోజనాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి ఆదివారం వందలాది మంది దూరప్రాంతాల నుంచి మొక్కలు చెల్లించుకుంటున్నారు.

దేవాలయానికి దారి

పెద్దశంకరంపేట నుంచి రేగోడ్ వెళ్లే రహదారిలో పట్టనానికి రెండు కిలోమీటర్ల దూరంలో గురుపాదగుట్ట కమాన్వద్ద దిగి ఒక్క పర్లాంగ్ నడుచుకంటే వెళ్లాలి. ఇక్కడ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, ఫిబ్రవరి 28(ప్రజాకలం న్యూస్)

గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తూ ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం పదవి విరమణ పొందుతున్న 15 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఎస్. దశరథం, ఏన్కూర్ పీహెచ్సీలో సిహెచ్ఓ గా పని చేస్తున్న డి. శివరాజు, కల్లూరు ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ (ఎన్.టి)గా పని చేస్తున్న ఎం. స్వర్ణలత, ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఉసిరికాయలపల్లిలో ఎస్.జి.టి. గా పని చేస్తున్న బి. జగన్ నాయక్, తిరుమలాయపాలెం లో కామాటి గా పనిచేస్తున్న బి. బాల్య, పశు సంవర్ధక శాఖ, సదాశివునిపేటలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారిగా పనిచేస్తున్న టి. వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ విభాగంలో తల్లాడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఎం. చంద్రమౌళి, జెడ్పీహెచ్.ఎస్, కొణిజెర్లలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్. మంగమ్మ, రెవెన్యూ శాఖ బోనకల్ లో వాచ్ మెన్ గా పనిచేస్తున్న టి. పుల్లయ్య, కార్యాలయ సబార్డినేట్ గా పనిచేస్తున్న ఎం. ఆంటోని, పౌర సరఫరాల శాఖలో డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న ఏ. సీతారామచంద్ర రావు, ఇంటర్మీడియట్ విద్యా శాఖలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న కె. శ్రీరామారావు, జూనియర్ లెక్చరర్ బి. వెంకటేశ్వర్లు, ఎస్సీ సంక్షేమ శాఖలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తున్న ఎం. ఝాన్సీ రాణి, కో ఆపరేటివ్ శాఖలో సీనియర్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఏ. శంకర్ ఫిబ్రవరి నెలలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో కార్యాలయ సబార్డినేట్లు విధి నిర్వహణలో తమకు చాలా మద్దతు అందిస్తారని అన్నారు. పదవి విరమణ తర్వాత కుటుంబంతో అధిక సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వానికి వివిధ స్థాయిలలో సేవలు అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించేందుకు గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా పనిచేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగ విధులలో భాగంగా కుటుంబ సభ్యులకు చాలా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉండదని, చాలాసార్లు పెళ్లి, పుట్టినరోజు వేడుకలను మిస్ అయి ఉంటారని తెలిపారు. పదవి విరమణ తర్వాత కుటుంబానికి అధిక సమయం కేటాయించాలని సూచించారు. వృద్ధాప్య మంటే మరో బాల్యం లాంటిదేనని, కొత్త విషయాలు నేర్చుకోవడం, క్రీడలు ఆడటం వంటి కార్యక్రమాలకు వీటిని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వయస్సు రిత్యా నేడు పదవి విరమణ పొందుతున్నప్పటికీ తమ అనుభవాలను జూనియర్లతో పంచుకోవాలని కోరారు. గత 30 సంవత్సరాలుగా వివిధ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలులో సేవలు అందించారని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత జీవితంలో మరో భాగం ప్రారంభమవుతుందని, దీనిని మీరంతా బాగా వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందిన వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం!

### విద్యార్థుల ఉన్నాతే గురువులకు ఆనందం...!!
### పూర్వ విద్యార్థులకు సూచించిన ఉపాధ్యాయులు...!!

వికారాబాద్ జిల్లా మర్చి 01(ప్రజాకలం ప్రతినిధి ):

ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో గుంజేడు దేవాలయ అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నవాబుపేట మండలంలోని అక్నాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల లో పదవ తరగతి 2007-08బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమావేశం వికారాబాద్ ఆర్ జె బ్యాంక్వెట్ హాల్ లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.2007-08 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు



ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు ఆర్ జే బ్యాంక్వెట్ హల్ లో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు కదిలారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.దాదాపుగా 18సంవత్సరాల తరువాత ఇలాంటి కార్యక్రమం లో పాల్గొని సన్మానించడం చాలా హర్షనియం అందుకు 2007-08బ్యాచ్ ని అభినందిస్తూ భవిష్యత్ లో చదువుకున్న పాఠశాలకు విద్యార్థులు ఎంతో కొంత సేవ చేయాలనీ ఉపాధ్యాయులు సూచించారు.

### రోడ్డు ప్రమాదంలో స్కూలు విద్యార్థులకు గాయాలు తక్షణమే

## ప్రభుత్వాసుపత్రికి తరలింపు

**స్కూల్ విద్యార్థుల రోడ్డు ప్రమాద ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**బాధిత విద్యార్థిని విద్యార్థుల కుటుంబాలు ధైర్యం కోల్పోవద్దు**

**బాధిత విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు అండగా ఉంటాం**

**ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

(నందిగామ ఫిబ్రవరి 28 ప్రజాకలం ప్రతినిధి)

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఈరోజు ఉదయం రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారులు. వీర్లపల్లి, అంతిరెడ్డి గూడ అప్పరెడ్డిగూడ గ్రామాల విద్యార్థులు ప్రతిరోజు ఆటో ప్రయాణం ద్వారా షాద్నగర్ పట్టణంలోని



సత్యసాయి పబ్లిక్ స్కూల్ పాఠశాలకు చదువుల నిమిత్తం వస్తూ పోతుంటారు. కానీ ఈ రోజు రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ దగ్గర స్కూటీ ఎదురుగా రావడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడి పదిమంది విద్యార్థులకు తీవ్ర గాయాల పాలవ్వడంతో స్థానికులు తక్షణమే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని విద్యార్థులు గాయల పాలవడంతో ఇట్టి విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తక్షణమే షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రి యాజమాన్యానికి ఫోన్ కాల్ ద్వారా వారి బాగోగులు తెలుసుకొని వారికి తక్షణమే ఉత్తమ వైద్యం అందజేయాలని ఆదేశాలు అందజేశారు. చిన్నారుల ప్రమాదానికి వారు ఎంతో విచారాన్ని వ్యక్తం చేశారు గాయపడిన విద్యార్థిని విద్యార్థుల కోసం ఆయన భావోగ్యేదనికి లోనయ్యారు. కొన్ని అనివార్య కారణాలవల్ల విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను పరామర్శించడానికి రాలేకపోవడంతో తను ఎంతో బాధపడుతున్నానని ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు. విద్యార్థులు కానీ తల్లిదండ్రులు కానీ అధైర్యపడవద్దని, తాము అండగా ఉంటామని తెలిపారు. విద్యార్థులు త్వరగా కోలుకునేందుకు వైద్యులు సహకరిస్తున్నారని తెలుసుకున్నానని, మరింత మంచి వైద్యం కొరకై వైద్యులకు సూచించినట్లు తెలిపారు. అదేవిధంగా స్కూలుకు సంబంధించిన వాహనాలు కానీ, ప్రైవేట్ వాహనాలు కానీ, ఆటోలు కానీ స్కూల్ విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాలని,ఇలాంటి సంఘటనలు జరగడం చాలా బాధాకరం అని, ఇలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా వాహన యజమానులు చూసుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు కూడా ఇలాంటి విషయాలపై జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## పోరాడి సాధించిన న్యాయవాదులు ఎట్టకేలకు సారి చెప్పిన.. వన్ టౌన్ సిఐ ఇంద్ర సేనా రెడ్డి..

గోదావరిఖని, ఫిబ్రవరి 28: (ప్రజా కలం ప్రతినిధి)

ఆ సీఐ ప్రవర్తన ముందు నుంచి దురుసుతనం లెక్కలేనితనం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. అది ఎవరైనా సరే యు కెన్ గెట్ అవుట్ అంటూ అరవడం ఆయనకు అలవాటుగా మారింది. గతంలో టిఆర్ఎస్ మహిళా కార్పొరేటర్ లను దూషించిన ఘటనల అప్పట్లో సంచలనం రేకెత్తించింది. అతను గతంలో



ఎస్సైగా ఉన్న సమయంలో కూడా ఇక్కడ దురుసుదనం మొండితనంతోనే పేరు ప్రతిష్టలు మూటగట్టుకున్నాడు అన్న అపవాదు నెలకొంది కొంది. అక్కడ ఆ ఇంద్రుడు చెప్తే సెమీ ఫైనల్ ఇక్కడ ఇంద్రసేనారెడ్డి చెప్తే ఫైనల్ అన్న రీతిలో ఆయన ప్రవర్తన ఉంటుంది. వివాదాలకు మారుపేరైన ఇంద్రసేనారెడ్డి ఎట్టకేలకు న్యాయవాదుల పోరాటంతో దిగిరాక తప్పలేదు. గోదావరిఖని పట్టణంలో ఒక కేసు విషయం మాట్లాడడానికి వెళ్లిన న్యాయవాది నామతాబాద్ కిరణ్ జీని వన్ టౌన్ సిఐ దూషించడం జరిగింది. గత మూడు రోజులుగా న్యాయవాదులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దీనికి పెద్ద ఎత్తున ప్రజల నుండి మద్దతు అనూహ్యంగా లభించింది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కూడా న్యాయవాదుల పోరాటానికి సంఘీభావం ప్రకటించారు. దానికి తోడు బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ న్యాయవాదుల లీగల్ సెల్ సీతకారి చంద్రశేఖర్ కూడా మద్దతు ఇవ్వడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. దీంతో వన్ టౌన్ సిఐ న్యాయవాదుల పోరాటానికి దిగివచ్చి మరోసారి ఇలాంటి దురుసుతనాన్ని ప్రదర్శించనని, ప్రతి ఒక్కరితో గౌరవంగా నడుచుకుంటూనని హామీ ఇచ్చారని న్యాయవాదులు ఒక ప్రకటనలో తెలిపారు.

# బడ్జెట్లో 1000 కోట్లు నిధులు కేటాయించి ఎస్సీల అభివృద్ధికి కృషి చేయాలని

## ఏక సభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్ వినతిపత్రం అందజేసిన

## రాష్ట్రం మాల సంఘాల జేఏసీ నాయకులు జీ చెన్నయ్య బేర బాలకిషన్




మహేశ్వరం, ఫిబ్రవరి 28, (ప్రజా కలం)

ఎస్సీలలోని 59 ఉప కులాల మీద అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన షామీమ్ ఆక్తర్ ఏకసభ్య కమిషన్ ముందు తెలంగాణ రాష్ట్రం మాల సంఘాల జేఏసీ నాయకులు జీ చెన్నయ్య బేర బాలకిషన్ (బాలన్న ) చెరుకు రామచందర్ బూర్గుల వెంకటేశ్వర్లు కరణం కిషన్ మన్నె శ్రీధర్ ఆవుల సుధీర్. షేక్పేట సత్యనారాయణ. నాను నాగేశ్వరరావు గోపోజి రమేష్ మన్నెరంగా దాసరి విశాల్ నాలుకల నర్సింగరావుల ఆధ్వర్యంలో హైదరాబాదు నగరం లోని బి ఆర్ కే భవన్ లో ఉన్న ఏక సభ్య కమిషన్ చైర్మన్ శమీమ్ అక్తర్ ముందు తెలంగాణలో మాలలకు మాల ఉపకులాలకు గత 30 సంవత్సరాలుగా జరిగిన అన్యాయాన్ని. కమిషన్ చైర్మన్కు వినతిపత్రం ద్వారా తమ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎస్సీలను ఏ బీసీలుగా కాకుండా ఏ గ్రూపులో అత్యంత వెనుకబడిన బ్యాగరీ నేతకాని పోలియో దాసరి. మాల దాసరి మాల అయ్యవారు. బైండ్ల, బుడగజంగాలు, సంచార జాతుల లాంటి ఉపకులాలను ఒక గ్రూపుగా గ్రూపులో మాల మాదిగ లను చేర్చాలని ఇలా రెండు గ్రూపులు చేస్తేనే ఎస్సీలలోని ఉన్న అన్ని కులాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని 2011 జనాభా లెక్కలు కాకుండా 2024 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీల జనాభా 18% కు పెరిగిందని ఇది పరిగణలోకి తీసుకోవాలని మాల మాల ఉపకులాలకు మాదిగ మాదిగ ఉపకులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బడ్జెట్లో 1000 కోట్లు నిధులు కేటాయించి ఎస్సీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అనవసరంగా తెలంగాణలో లేని ఉపకులాలను తీసుకొని వచ్చి గంధర గోళం సృష్టించవద్దని ముఖ్యంగా ఎస్సీలలో 59 ఉపకులాలుగా చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీరియల్ నెంబర్ 34 లో మాల. అయ్యవారుగా చూపిస్తున్నారని అలా కాకుండా మాల అనే కులాన్ని సపరేట్గా చూయించాలని మాలయ్యేవారును సపరేట్గా చూపించాలని జేఏసీ నాయకులు ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమీం అక్త ర్ కి తమ వాదనలు వినిపించారు

# ఆయిల్ ఫామ్ కి ఇచ్చే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఆయిల్ ఫామ్ మల్చింగ్ పూలు పండ్లు తోటలను పరిశీలించిన జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సురేష్





పూలు పండ్లు తోటలను పరిశీలించిన పట్టు పరిశ్రమ అధికారి సురేష్

మహేశ్వరం, ఫిబ్రవరి 28, (ప్రజా కలం)

ఆయిల్ ఫామ్ కి ఇచ్చే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సురేష్ అన్నారు.జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సురేష్ మహేశ్వరం మండలం మన్సాన్ పల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ మల్చింగ్ పూలు,పండ్లు తోటలను జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సురేష్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ నీటితో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వచ్చే ఉద్యాన పంటలు పండించాలని సూచించారు. డ్రిప్ సిస్టం ద్వారా తక్కువ నీటితో పంటలను పండించుకోవడానికి వీలుంటుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటల ద్వారా రైతులకు అధిక లాభాలు కలుగుతాయని ఈ పంటకు చీడపీడల బెడద, కూలీల అవసరం తక్కువగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ కి ఇచ్చే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉద్యాన అధికారి సౌమ్య రైతులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణం

## కేఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి తో కలిసి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 28, (ప్రజా కలం)





మహేశ్వరం మండలం కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ సమీపంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ ఉత్సవాలలో కేఎల్ఆర్ సతీమణి విజయలక్ష్మి తో కలిసి పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించిన రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డి తొలుత అనిత రెడ్డి ఆలయంలోని పరమేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమలతో అభిషేకం చేశారు. అనంతరం శివపార్వతుల ఊరేగింపునకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అనిత రెడ్డి మాట్లాడుతూ దంపతులందరూ శివపార్వతుల కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. ఆ శివపార్వతుల కళ్యాణ ఉత్సవంలో పాల్గొనడం చాలా సంతోషమన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పరమశివుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లె కుమార్ కమిటీ డైరెక్టర్లు శివగంగ అర్చకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఓంకారేశ్వర దేవాలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## మహా శివరాత్రి పర్వదినాన పరమశివుని దర్శించుకున్న కెఎల్ ఆర్

మహేశ్వరం ఫిబ్రవరి 28, (ప్రజా కలం )



మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగుడ మున్సిపాలిటీ పరిధిలో రావిర్యాలలో మహా శివరాత్రి సందర్భంగా శ్రీ ఓంకారేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం , హెూమాలు, నిర్వహించారు. మహ శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జ్ కే ఎల్ ఆర్ ఓంకారేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కే ఎల్ ఆర్ ని సన్మానించారు. సాయంత్రం 5 గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉపవాస దీక్షలు విరమించారు. రాత్రి 7గంటలకు శ్రీ శివపార్వతుల కల్యాణం అంగరంగవైభవంగా వేదమంత్రాల మధ్య స్వామి వారి కల్యాణం నిర్వహించారు కల్యాణం తిలకించడానికి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం వివిధ భజన మండలి సభ్యులు భజన కార్యక్రమాలు నిర్వహించారు.



# నా తరుపున పొలిటికల్ ఒత్తిడి ఉండదు

## మీరు బాగా పని చెయ్యండి మీకు మంచి పేరు గుర్తింపు ఉంటుంది

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



- ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఫిబ్రవరి 28, (ప్రజా కలం)




మహేశ్వరం మండలం అభివృద్ధి పనుల పై వివిధ శాఖల అధికారుల తో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ మందిరంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ అధికారులు బాగా పనిచేస్తున్నప్పటికి వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచి నీటిసమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. హర్హత ఉన్న వారి ఇంటిపై ఏ పార్టీ జండా ఎగురుతున్న సరే బెనిఫిషర్ కి లబ్ధి చెయ్యాలనే పని చేస్తానన్నారు.

వ్యవసాయానికి సంబంధించి రైతు బంధు ద్వారా గత 10 సంవత్సరాలలో ఒక్కొక్క రైతుకు ఎన్ని డబ్బులు అందినాయి, రైతు భరోసా ఇప్పటివరకు మండలంలో ఎన్ని ఎకరాల వరకు వేశామని వాటి వివరాలు వ్యవసాయ అధికారులను కోరగా పాత వివరాలకై కొంత గడువు కోరిన అధికారులు మండలంలో పెద్దమ్మ తాండ,తూప్రకుర్ద్ లలో మాత్రమే రైతు భరోసా అమలైందన్నారు.ఉపాధి హామీ పతాకానికి సంబంధించి ప్రతి గ్రామ పంచాయితీలో పరిధిలో పని కల్పించడానికి అవకాశం ఉన్న భూములను గుర్తించడం,అవకాశం లేని గ్రామాల్లో ప్రయివేటు వెంచర్లలో చెయ్యడానికి,రోడ్లకు ఇరువైపుల గుంతలు పూడ్చే వాటికి వీలుంటే ప్రభుత్వానికి ప్రపోజల్ పంపమని చెప్పారు.రంజాన్ పండుగ సంబంధించి పండగలు హిందు,ముస్లిం, క్రిస్టియన్ ఏ పండగలైన సరే నీటి సమస్యలు రాకుండా చూడాలని ప్రజల సమస్యలు ఏవైనా సరే ఎంపీడీఓ దృష్టికి తీసుకురావాలని విలేజ్ సెక్రెటరీలకు చూచించారు. విలేజ్ సెక్రెటరీలు అందరూ ఎంగ్ స్టార్స్ ఉన్నారు బాగా పని చెయ్యండి మీ బాధ్యత నేను తీసుకుంటానన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కొత్త ఎయిర్ పోర్టుకు కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

## కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

## అందెల శ్రీరాములు యాదవ్

మహేశ్వరం, ఫిబ్రవరి 28, (ప్రజా కలం)



అందెల శ్రీరాములు యాదవ్

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించింది వరంగల్ రూపు రేఖలు మార్చేయనున్న మామునూరు ఎయిర్ పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఈ మేరకు కేంద్ర సర్కార్ ఉత్తర్వులు కూడా జారీ చేసిందని ఎయిర్ పోర్టు నిర్మాణానికి గాను 450 కోట్లు కేంద్ర సర్కార్ కేటాయించనుంది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్రం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రేవంత్ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలోనూ కొత్త ఎయిర్ పోర్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చింతల్ బిపిఎస్ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ మరియు ఆర్ట్ ఫెస్ట్ ప్రదర్శన వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

చింతల్ వెంకటేశ్వర నగర్ లోని బిపిఎస్. ఒలింపియాడ్ పాఠశాలలో శుక్రవారం పాఠశాల చైర్మన్ టి.వి.ఆర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో చంద్రశేఖర వెంకట రామన్ ను స్మరించుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవం మరియు చిత్రలేఖన హస్తకళల ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ టి. పూర్ణిమ విచ్చేసి రిబ్బన్ కటింగ్ చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనంతరం 8వ తరగతి విద్యార్థులు చిత్రించిన రామాయణ కావ్య చిత్రరూపం, 7వ తరగతి విద్యార్థులు చేసిన దశావతారాలు హస్తకళ మరియు వ్యర్థ పదార్థాలనుపయోగించి అద్భుతమైన కళాఖండాలను రూపొందించిన విద్యార్థుల నైపుణ్యాన్ని వీక్షించి విద్యార్థులను అభినందించారు. ఇందులో భాగంగా విద్యార్థులు సైన్స్ కి సంబంధించి భూకంప అలారం, రెయిన్ సెన్సార్, గాలి కాలుష్యం, కాంతి, గ్రహణాలు, నీటి శుద్ధీకరణ వంటి వివిధ రకాలకు సంబంధించిన ప్రయోగాలు, చిత్ర నమూనాలు చేసి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన ప్రయోగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ తప్పనిసరిగా రూల్ పాటించాలి: ట్రాఫిక్ సిఐ నాగరాజు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఆటో డ్రైవర్ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అల్వాల్ ట్రాఫిక్ సిఐ నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం కొంపల్లి ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ ఆటోలకు నాలుగు వైపులా నంబర్ ప్లేట్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ మానుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకుండా డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. రోడ్డుమీదికి వస్తున్నామంటేనే మన వెనకాల ఒక కుటుంబం ఉందనే విషయాన్ని మరువకూడదని వివరించారు. డ్రైవర్లు అంతా ముందు చూపుతో ముందుకు సాగాలని సూచించారు. ఈకార్యక్రమంలో అల్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జిపై కేసు నమోదు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

మా జోలికివస్తే మా భూమి జోలికి వస్తే చంపేస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడడం, దుర్భాషలాడడం కుత్బుల్లాపూర్ బీజేపి ఇంచార్జి శేఖర్ యాదవ్, ఆయన సోదరుడు బీజేపీ 126 జగద్గిరిగుట్ట డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ మహేష్ యాదవ్ పై బాచుపల్లి పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం కేసు నమోదైంది.



వివరాల్లోకి వెళ్తే... గండి మైసమ్మ మండలం దుండిగల్ గ్రామం సర్వే నెంబర్ 454లో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాకు గురైతుందని, కొందరు ఆస్థలంలో గెస్ట్ హౌస్ నిర్మించారని ఆకుల సతీష్ అనే వ్యక్తి గత వారం రోజుల క్రితం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఈఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని మండల రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దుండిగల్ గండిమైసమ్మ మండల తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి ఫీల్డ్ విజిట్ చేసి నిజానిజాలు తెలుసుకొని అక్రమ గెస్ట్ హౌస్ ను మినహాయించి ఇతర అక్రమ నిర్మాణాలను నామమాత్రపు కూల్చివేతలు చేపట్టారు. అనంతరం ప్రభుత్వ భూమి సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. దీనితో మహేష్ యాదవ్ సహనం కొలిపోయి ఫిర్యాదుదారుడికి వాట్స్ ఆప్ కాల్ చేసి చంపేస్తాం అంటూ భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ వాట్సాప్ సంభాషణను మరో ఫోన్ లో రికార్డ్ చేసుకొని బాచుపల్లి పోలీసులకు ఆశ్రయించి, తనకు రక్షణ కావాలని సతీష్ కోరాడు. టెక్నికల్ ఏవిడెన్సులు సేకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో ఏ1గా మహేష్ యాదవ్ ను, ఏ2గా శేఖర్ యాదవ్ లను చేర్చారు.

# మహిళల జీవితాలలో మార్పు దిశగా అడుగులు

### ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును మహిళా సమాఖ్యలు పరిశీలించాలి

### గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఫిబ్రవరి 28( ప్రజా కలం న్యూస్) మహిళల జీవితాలలో మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడ్డాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు.

శుక్రవారం స్థానిక టేకులపల్లిలో నిర్వహించిన గౌతమి జిల్లా మహిళా సమాఖ్య సాధారణ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఆస్పత్రిలో అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, డాక్టర్లు సరిగ్గా చూస్తున్నారా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరుపై, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మహిళలతో వివిధ అంశాలపై చర్చించారు.




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ కోసం నిర్దేశించిన సమయంలో వైద్యులు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో హాజరవుతున్నారో లేదో గమనించి సమాచారం అందించాలని కలెక్టర్ మహిళా సమాఖ్య సభ్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి నైపుణ్యం గల వైద్యులు, మందులు , ఆధునిక పరికరాలు ఉచితంగా వైద్యం చేసేందుకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు మరింతగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎవరైనా వైద్యులు వైద్యం చేయకుండా ప్రైవేట్ క్లినిక్ కు రిఫర్ చేయడం వంటివి చేస్తే సదరు వైద్యుల వివరాలు తన దృష్టికి తీసుకొని రావాలని, మీ పేరు బయటకు రాకుండా సంబంధిత వైద్యాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు.

ప్రపంచంలో మహిళలు అనేక విజయాలు సాధిస్తున్నప్పటికీ కొంతమంది మగపిల్లలు మాత్రమే కావాలని కోరుకుంటున్నారని, అటువంటి వారికి ఏ ఆసుపత్రి, ఏ వైద్యుడు అయినా, వేరే ఎవరైనా సహకరిస్తున్నట్లు, ఆడపిల్ల కాబట్టి అబార్షన్ చేయించుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే ఆ సమాచారాన్ని అందజేయాలని, చట్టరీత్యా వారిపై ఏ చర్యలు తీసుకోవాలో ఖచ్చితంగా తీసుకుంటామని, సమాచారం అందించిన వారి పేరు బయటికి రాదని వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఆడపిల్ల ఇంటికి, సమాజానికి, జాతికి విలువైన ఆణిముత్యం అని, ఆడపిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. మహిళా సమాఖ్యలో ఉన్న సభ్యులలో ఎవరి ఇంట్లోనైనా ఆడపిల్ల పుడితే తనను పిలవాలని, సంతోషంతో వచ్చి ఆ చిన్నారిని ఆశీర్వదిస్తానని, ఆ అవకాశం తనకు కల్పించాలని కలెక్టర్ కోరారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు, మహిళ డైరీ, మహిళా మార్ట్ ఏర్పాటు ద్వారా ఖమ్మం జిల్లాలో మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్రంలో ఏ ఇతర జిల్లాల్లో లేని విధంగా మన ఖమ్మం జిల్లాలో మహిళా గ్రూపులు యాక్టివ్ గా పని చేస్తున్నాయని కలెక్టర్ అభినందించారు. మన పని తీరుతో 10 సంవత్సరాల కాలంలో మహిళల జీవితాల్లో అద్భుతమైన మార్పు వస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిపిఓ విష్ణువందన, డిఎంసీ డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్ లు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద చేపట్టే పనులను వివరించారు. జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా చేస్తున్న పనులను మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు మహిళలు తమ వంతు సహకారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హెల్త్ ఎడ్యుకేటర్ అన్వర్ లు సీజన్ వ్యాధుల పట్ల అవగాహన, సీజన్ మారే సమయంలో మన శరీరం ఆ మార్పులను తట్టుకోవడానికి సిద్ధంగా లేకపోవడం వల్ల వెంటనే వచ్చే వ్యాధులు గురించి, ప్రధానంగా జలుబు, దగ్గు, జ్వరం, కాళ్ల నొప్పులు, తుమ్ములు, వాంతులు, విరోచనాలు వంటివి సీజన్ మారే సమయంలో అధికంగా వస్తాయని, సీజన్ మారే సమయంలో జాగ్రత్తలు తెలుపుతూ, వేడివేడి ఆహార పదార్థాలను మాత్రమే స్వీకరించాలని, గోరువెచ్చని నీటిని త్రాగాలని, ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తీసుకోవాలని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవాలని, ఏదైనా అస్వస్థత ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స చేసుకోవాలని అన్నారు.

రాబోయే వేసవికాలం దృష్ట్యా వేడి గాలులు, వడదెబ్బతో జాగ్రత్తగా ఉండాలని, వేడి గాలుల కారణంగా శరీరంపై వేడి దద్దుర్లు, తలనొప్పి, కండరాల నొప్పి, వికారం తల తిప్పుట విపరీతమైన దప్పిక, చెమట, అలసట వంటి అనేక వ్యాధులు వస్తాయని అన్నారు. ఉదయం 11 గంటల తర్వాత బయటకు వెళ్ళవద్దని, గొడుగు, రూమాల్ తలపాగ ధరించాలని, తరచూ మంచినీళ్లు త్రాగాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందిస్తున్నామని, ప్రజలకు వడదెబ్బ వల్ల అనారోగ్యం సంభవిస్తే వెంటనే సమీప డాక్టర్లను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు.

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను కడుక్కోవడం వల్ల సగం వ్యాధులు రావని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్, బేటి బచావో, బేటి పడావో గోడ ప్రతులను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరోద్దీన్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యఫ్ జాడ్ కార్ కేర్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ ఏయల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై యఫ్ జాడ్ కార్ కేర్ ను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... యఫ్ జాడ్ కార్ కేర్ మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని యువతి, యువకులు నైపుణ్యత ఉన్న రంగాల్లో ముందుకెళ్లాలని కోరారు. ఈకార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ మజారుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ షరీఫ్ ఖురేషి, జావిద్, ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీభవాని శంకరస్వామి ఆలయంలో అగ్నిగుండాల మహోత్సవం

- భక్తి శ్రద్ధలతో అగ్నిగుండాలు,భారీగా తరలి వచ్చిన జనం
- ఆకట్టుకున్న శివసత్తుల విన్యాసాలు
- శివనామ స్మరణతో మర్మోగిన ఆలయం



వలిగొండ ఫిబ్రవరి 28 ప్రజాకలం:

మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహాశివరాత్రి వేడుకలో భాగంగా శ్రీ భవానీ శంకర స్వామి దేవస్థానం ఆధ్వర్యం లో చివరి రోజున శుక్రవారం తెల్లవారుజామున అగ్నిగుండాల మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కణకణ మండే నిప్పుల గుండం నుండి ఓం నమఃశివాయ శంభో శంకర,హరి హారా మహాదేవ అంటు భక్తులు నడిచారు.అనంతరం స్వామి అమ్మవా ర్లను గ్రామంలోని ప్రధాన కూడలిలో డప్పు చప్పులతో కోలాట బృందాలతో ఊరేగింపు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరైనరు. భక్తులు,శివసత్తులు,భక్తిశ్రద్ధలతో పాల్గొని అగ్నిగుండాల నుండి నడుచుకుంటూ వెళ్లి తమ భక్తిని చాటుకున్నారు.అగ్ని గుండం నుండి నడుచుకుంటూ వెళ్తూ శివయ్య అనుగ్రహం లభిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం, అగ్నిగుండం నుంచి నడిచినట్లైతే సమస్త రోగాలు అరించిపోతాయని, సిరిసంపదలు కలుగుతాయని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని,ప్రజలు సుఖశాంతులతో జీవిస్తారని, నమ్ముతారు.ఈ దేవాల యంలో ప్రతి ఏటా జరిగే శివరాత్రి ఉత్సవాల్లో ప్రతి సంవత్సరం భక్తులు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.ఈ కార్యక్రమంలో ఇందుర్ విద్యా సంస్థల చైర్మన్ రేపాక ప్రదీప్ రెడ్డి,మాజీ సర్పంచ్ రేపాక అరుంధతి,మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్,ఆలయ కమిటీ చైర్మన్ చెవ్వ బిక్షపతి,రేపాక సందీప్ రెడ్డి, దేశబోయిన సూర్యనారాయణ, పాశం సత్తిరెడ్డి,జంగం శంకరయ్య,మాధ శంకర్ గౌడ్, పంతంగి కిష్టయ్య,పంతంగి రాజు,చెవ్వ అశోక్,రేపాక శ్రీనివాస్ రెడ్డి,రావి శ్రీనివాస్ రెడ్డి,సిరికొండ జహంగీర్, సిరికొండ బిక్షపతి,కందుల శ్రీను,కందుల మహేష్,బద్దం నర్సింహ,దంతురి శంకర్,వనగంటి సత్యనారాయణ,బందారపు ఆంజనేయులు,మాద ప్రశాంత్,కదిరేణి మురళీ,కందుల రాకేష్,కందుల ప్రవీణ్,భాస్కర్, మల్లేష్,మార్క వెంకటేష్, యాదయ్య, ఆంజనేయులు, నాగరాజు, రామకృష్ణ,ఉపేందర్,బద్దం రవి శంకర్,నాగేందర్, బాలకృష్ణ,నగేష్, అయ్యప్ప, పోషయ్య, వెంకటేష్,నవీన్,మహేష్, నవీన్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రమొస్తే రాత మార్తది అనుకున్నాం:నర్సింలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)రాష్ట్ర మొస్తే రాతమారుతది అనుకున్నాము' కానీ బజారున పడతామని కలలో కూడా ఊహించలేదని తెలంగాణ జన సమితి కార్మిక విభాగం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నర్సింలు పేర్కొన్నారు. మన నీళ్ళు నిధులు ఉద్యోగాలు మనకు దక్కుతాయని ఎన్నో కలలు కన్నాము, జరుగుతున్నది తెలంగాణ ప్రజలకు విరుద్ధంగా వున్నది ఏకంపనిలో చూసినా బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర ఝార?ండ్ ఒరిస్సా, మధ్యదేశ్ రాష్ట్రాలకు చెందిన వారికి కాంట్రాక్ట్ లు ఉద్యోగాలు చివరికి గేటు కాపరి కూడా వాళ్ళకే యిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరి తెలంగాణ ప్రజలు ఏం పాపం చేశారో ఒక్క ఉద్యోగం లేదు, చేతిలో పనిలేదు కడుపునిండా తిండి లేదు ఏదైనా చిన్న వ్యాపారం చెద్దమనుకుంటే వాళ్లే షాపులు పెట్టి మనకు పోటీగా దిగుతున్నారు. గత టీఆర్ఎస్ చేసిన తప్పు ఆంధ్ర వాళ్ళు దొచ్చుకుతున్నారు. వారిని భద్రాం చేసింది యిప్పుడు పరాయి రాష్ట్రాల వారు మనకు పోటీ పడే మన రాష్ట్ర సంపదను మనకు లేకుండా చేసి వాళ్ళ రాష్ట్రాలకు తరలిస్తున్న వారిని చూసి తెలంగాణ ఉద్యమకారులు బిత్తర పోతున్నారని వాపోయారు. రాష్ట్రం సాధించుకున్నది దీని కోసమేన్న ఎక్కడ వెళ్లిన తెలంగాణ అంటే ఉద్యోగం యివ్వరు చదువున్న కొలువులు దొరకక జేబులో డబ్బులు లేక తల్లి తండ్రులకు బుక్కెడు బువ్వ పెట్టలేని స్థితిలో బ్రతుకు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను పట్టించుకొకుండా గాలికి వదిలేసింది, భూముల కబ్జాలు కుంభకోణాలు కుట్రలు కుతంత్రాలు తప్ప పేద ప్రజలకు చేసింది ఏమీలేదు ఓట్లు కొనడానికి ఉచిత పథకాలు తప్ప ప్రజల మీద దయతో పెట్టినవి కావన్నారు. ఏ రైతు అడిగిండు రైతు బంధు కావాలని రుణమాఫీ కావల్ని ఏ ప్రజలు అడిగినారు ఫ్రీగా యిల్లు ఇవ్వమని ప్రజలకు యెవొక్కటి చేయలేదు. యిప్పటి ప్రభుత్వమైనా ఆలోచించాలని విచిత్రాలు ఆపాలి రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఎరువులపై సబ్సిడీ యివ్వాలి, పనికి ఆహారం పథకాన్ని రైతుకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని వారికి తక్కువ వడ్డీతో ఇల్లు కట్టించి వాయిదా పద్ధతి తో డబ్బులు రాబట్టుకోవడం పోవాలి.



రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి ఫ్రే అనేది 1 విద్య 2 వైద్యం 3 ఉద్యోగం సాగు నీరు, తాగు నీరు తప్ప వేరే వేవి ఉచితాలు పించిన్ వెంటనే ఆపాలి వృద్ధాశ్రమాలు వాళ్ళ మంచి గురించి ఆలోచించాలి వాళ్లకు తోడుగా వుండాలని కోరారు.

## అంగరంగ వైభవంగా బుగ్గ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

### రథోత్సవంలో పాల్గొన్న ధర్మకర్తల మండలి మాజీ ఇంచార్జ్ సర్పంచ్ గడ్డం వెంకటేష్



భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 28, (ప్రజా కలం ప్రతినిధి)

పురపాలక కేంద్రంలో స్థానిక బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయ కళ్యాణ రథోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రధాంగ హెూమం దిష్టి కుటుంబం పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం స్వామివారి రతాన్ని పూలతో అలంకరించి ఉత్సవమూర్తులకు సుందరంగా అలంకరింపజేసి మేళతాళాల భజన కోలాటాల మధ్య నగరపురవీధుల గుండా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఇంచార్జ్ సర్పంచ్ గడ్డం వెంకటేష్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుడికాల బిక్షపతి, గౌరవ సలహాదారులు పొట్ట బత్తిని యాదగిరి,ఉపాధ్యక్షులు చిక్క అశోక్, ఆడపు భావన ఋషి, ప్రధాన కార్యదర్శి పొట్ట బత్తిని ధనంజయ, కార్యదర్శి భోగ అయ్యప్ప, తంతర పల్లి యాదగిరి, పొట్టబత్తిని గిరి ,కోశాధికారి భోగ శ్రీరాములు, గుడి ధర్మకర్తలు కుడికాల మల్లేష్, పోట్ట బత్తిని కృష్ణ, చెడుదుపు జానకిరాములు, కొంగరి ఇస్తారు, భోగ నరసింహ ,జట్ల దుర్గయ్య, లంగారు సాయి,నవీన్ కుక్క బాలయ్య, చెక్క తిరుమలేష్, యంబ లక్ష్మి, నల్ల నర్సమ్మ, తో పాటు నాయకులు తాటి నరసింహ, చిక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి నగర్ అంబీర్ చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) ప్రగతినగర్ అంబీర్ చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, 57సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిని పరిశీలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు అంభీర్ చెరువు పరిసర ఆక్రమణలను, చెరువులో అక్రమ చెత్త డంపింగ్ నూ, స్మశాన వాటికను పరిశీలించడానికి స్వయంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ విచ్చేశారు. ఆయనకి ధన్యవాదాలు ఆ ప్రాంత వాసులు తెలిపారు. వారు హామీ ఇచ్చినట్లు చెరువులో వ్యర్థాలు కలవకుండా చూస్తారని, సర్వే చేయించి కబ్జాలకడ్డుకట్ట వేస్తారని, స్మశాన వాటిక నిర్మాణానికి చొరవ తీసుకుంటారని ఆశిస్తున్నమని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 28(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం లో గల పడాల ముత్యాలు మెమోరియల్ హైస్కూల్



లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల ప్రాజెక్ట్ పనులను తుర్కపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సరోజాదేవి, పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ ప్రారంభించారు పిల్లల తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పాల్గొని పిల్లల ప్రతిమలను తిలకించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీబీస్ ఈ తరహాలో పాటలను బోదిస్తామని అడ్మిషన్ల ను ప్రారంభించడం జరిగిందని పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి, ఫిబ్రవరి 28(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను



ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు . ఈ సందర్భంగా క్విజ్, వకృత్వము, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము, మెడల్స్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపాల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష లావణ్య, జకియా ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ.

వలిగొండ ఫిబ్రవరి 28 ప్రజాకలం: విద్యార్థులకు సుచి శుభ్రతతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మధ్యాహ్న భోజన సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతోపాటు, ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల మధ్యాహ్న భోజనాలను పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో స్టాఫ్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన సైన్స్ ఫెస్టివల్ ను ప్రారంభించి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,రేణుకాకుమారి,జనార్ధన్ రెడ్డి,స్వర్ణలత,వెంకట్ రెడ్డి, సతీష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విద్యాధికారి (ఎంఈఓ) వసంతకుమారి పదవి విరమణ




**శామీర్ పేట / ఫిబ్రవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి ) :**

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని మల్కాజ్ గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.

శామీర్ పేట మండలం విద్యాధికారి (ఎంఈఓ) వసంతకుమారి శుక్రవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం శామీర్ పేట మండలం తూంకుంటలోని మొగుళ్ళ వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ వసంతకుమారి శామీర్ పేట మండలంలో గత 36 ఏళ్ళ పాటు ప్రధానోపాధ్యాయురాలుగా, ఎంఈఓగా ఉత్తమ సేవలందించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డును అందుకోవడం అభినందనీయం అన్నారు.

మిగతా శేష జీవితాన్ని ఆనందంగా, సుఖసంతోషాలతో గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, ఉమ్మడి శామీర్ పేట మండలం మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, ఆర్టిఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, ఉమ్మడి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీసీ డైరెక్టరేట్,ఎయిర్ కమోడర్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి మధుసూధన్ రెడ్డి కు ఘనంగా వీడ్కోలు





**కంటోన్మెంట్ ఫిబ్రవరి 29, (ప్రజా కలం ప్రతినిధి)**

నేషనల్ క్యాడెట్ కార్ప్స్ డైరెక్టరేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ (AP&T) ఎయిర్ కమోడోర్ మధుసూధన్ రెడ్డి కు వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వి ఏం రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్, క్రియాశీల సేవ నుండి పదవీ విరమణ సందర్భంగా. హైదరాబాదుకు చెందిన ఎయిర్ కమోడోర్ విజ్జిలి మధుసూధన్ రెడ్డి 1989 డిసెంబర్ 16న భారత వైమానిక దళంలో ఫైటర్ స్ట్రీమ్ లో నియమితులయ్యారు. సుమారు మూడు దశాబ్దాలుగా విశిష్టమైన వృత్తిని కొనసాగించారు. భారతదేశాన్ని ప్రపంచ సూపర్ పవర్గా మార్చడానికి ఆయన సేవలు కూడా దోహదపడ్డాయని వివరణ ఇచ్చారు. భారత వైమానిక దళం అభివృద్ధికి అపారమైన సహకారం అందించారని కొనియాడారు.

యువతకు రోల్ మోడల్..

నిబద్ధత్తగా విధులు నిర్వహించి,యువతను ప్రోత్సహించారు. డీడీజి గా పదవీబాధ్యతలు చేపట్టిన కాలంలో ఎన్సీసీ విస్తరణ, శిక్షణా కార్యక్రమాలను బలోపేతం చేశారని వెల్లడించారు. ఎన్సీసీ క్యాడెట్‌లలో క్రమశిక్షణ,సేవ ,దేశభక్తి పెంపొందించడంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దారని , అందులో భాగంగా ఎన్సీసీ డైరెక్టరేట్ 4వ స్థానంలో నిలిచిందన్నారు. ఎయిర్ కమోడోర్ రెడ్డి ఎన్సీసీ సోదర వర్గానికి తన కృతజ్ఞతలు తెలియజేశారు, క్యాడెట్‌లు ఉత్సాహం,శ్రేష్ఠతను ప్రశంసించారు. ఎన్సిసితో సేవ చేయడం ఒక లోతైన నెరవేర్పు ప్రయాణమని కొనియాడారు. క్యాడెట్‌ల అంకితభావం ,వారి ప్రతిభ మన దేశ భవిష్యత్తుకు ఎంతగానో అవసరమన్నారు. ఈ సంస్థలో భాగమైనందుకు తాను గర్విస్తున్నాని వెల్లడించారు.

సేవలకు స్మారక ఫలకం,జ్ఞాపిక.

డైరెక్టర్ జనరల్ ఎన్సిసి ఎయిర్ కమోడోర్ రెడ్డి యొక్క విశిష్ట సేవలను కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవకు ప్రశంసా చిహ్నంగా స్మారక ఫలకం,జ్ఞాపికను అందించారు. తమ నాయకుడు పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా క్యాడెట్ లు వారి అభిమాన సందేశాలను పంచుకున్నారు. ఎయిర్ కమోడోర్ గా వి ఏం. రెడ్డి తన బాగా సంపాదించిన పదవీ విరమణలో అడుగు పెట్టాడు, బాధ్యతాయుతమైన , సమర్థులైన పౌరులను రూపొందించడంలో అతని నిబద్ధత , వారసత్వం రాబోయే కాలంలో ఎన్సీసీ డైరెక్టరేట్ కి స్ఫూర్తినిస్తుంది కొనియాడారు.

## వాసవి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదానం




మల్కాజిగిరి,ఫిబ్రవరి28, (ప్రజా కలం ప్రతినిధి)

వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లో ని సాయిబాబా గుడి వద్ద అమావాస్య అన్న ప్రసాద వితరణ అన్నదాత పెద్ది నిఖిల్ గుప్త మౌనిక గార్లు వారికి వారి కుటుంబ సభ్యులకు వాసవి మాత ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కొండూరి విజయ మరియు పడకంటి రామచందర్ గుప్తా గార్లకు ఈనెల పించిని ముగ్గురికి 1000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్త కార్యనిర్వాక కార్యదర్శి గంప కృష్ణ గుప్త ఉపాధ్యక్షులు నంగునూర్ అశోక్ గుప్తా వై వి యు నాగేశ్వరరావు గుప్తా కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా చందా సంతోష్ గుప్తా అమర కృష్ణ గుప్తా కార్యవర్గ సభ్యులు మిరియాల అరుణ్ కుమార్ గుప్తా ఉప్పల ఆంజనేయులు గుప్తా సభ్యులు రాయకంటి ముత్యాల గుప్తా దిడిగం కైలాసం గుప్తా పెద్ది నవీన్ గుప్తా పెద్ది శ్రీనివాస్ గుప్త కూర శ్రీనివాస్ గుప్తా చంద్రగిరి తారకేశ్వర్ గుప్తా బుస్సా శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బోయినిపల్లి ప్రభుత్వం స్కూల్ ల్లో కమ్యూనిటీ పోలీసింగ్

### సైన్స్ డే, డ్రగ్స్ ,సైబర్ నేరాల పై విద్యార్థులకు అహగాహన




**కంటోన్మెంట్ ఫిబ్రవరి 29, (ప్రజా కలం ప్రతినిధి)** విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే క్రమశిక్షణ తప్పనిసరి అవసరం అని పోలీసులు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినిపల్లి పోలీసు స్టేషన్ పరిధి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తాజాగా నగరంలో, హైదరాబాద్, దేశం, ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నాయని తెలిపిన వారు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల పన్నాగాలను చెక్ పెట్టాలంటే తెలివిగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పాఠశాల విద్య పిల్లలు ఎన్ని విధాలుగా ఎధిగేందుకు దోహదపడుతుందన్నారు. అటువంటి జీవితాన్ని సరియైన మార్గంలో సాగించాలని వివరించారు. ఇక తెలంగాణలో ఫ్రెండ్లీ పోలిసింగ్ నడుస్తుందని సూచించిన వారు ఎటువంటి సమస్య ఎదురైనా సరే పోలీసులకు తెలియజేయాలన్నారు. మరోవైపు సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానం విలువను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట ఎసిపి బేగంపేట ,బోయినపల్లి పోలీసు డిఐ, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



## మార్చ్ 1న సిపిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి.

### కరపత్రికను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 28, (ప్రజా కలం ప్రతినిధి)

మార్చ్ 1వ తేదీ మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను, నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని పిల్లాయి పల్లి గ్రామంలో స్థానిక కార్యకర్తలతో కలిసి కరపత్రికను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. జిల్లా స్థాయి శిక్షణ తరగతులు సిపిఎం పార్టీ నిర్వహిస్తుందని అన్నారు. అందులో భాగంగా జిల్లాలోని సమస్యల ధ్యేయంగా నిర్వహిస్తున్న బహిరంగ సభనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య ,సిపిఎం కేంద్ర కమిటీ సభ్యుల వెంకట్ తో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి, కార్మికులు కర్షకులు , కార్యకర్తలు,అధిక సంఖ్యలో రావాలని ఆయన పోరా ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు జ్యోతి ,గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, గంగారెడ్డి, మల్లారెడ్డి, కాగు నరసింహ ,తదితరులు ఉన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతుల పంపిణీ.

### విజేతలకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎంపీటీసీల పురం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్.

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 28, ( ప్రజా కలం ప్రతినిధి)



మండలంలోని దంతూరు శుక్రవారం గ్రామంలో డిపిఎల్ మినీ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీల ఫోరంఅధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్ హాజరై క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు జట్లు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనగా మొదటి బహుమతి పవన్ టీం, రెండవ బహుమతి నవీన్ టీంగెలుపొందాయి. గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు వారు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల తోనే స్నేహభావం మానసిక ఉల్లాసలు కలుగుతాయని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో గోరుగంటి రవీందర్, గంగాధరి మురళి, సిద్ధగోని లింగస్వామి గౌడ్, మా కోలుశ్రీనివాస్ యాదవ్, ఆర్గనైజర్ లక్ష్మణ్, విజయ్, హరికృష్ణ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి కళ్యాణానికి పోచంపల్లి పట్టు వస్త్రాలు సిద్ధం

### పట్టు వస్త్రాలను పరిశీలిస్తున్న యాదాద్రి ఆలయ డిఈవో భాస్కర్ శర్మ.

**భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 29, (ప్రజా కలం ప్రతినిధి)**

యాదాద్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణం లో భాగంగా సిరికి పుట్టింటివారైనా పద్మశాలీలు కళ్యాణంలో సమర్పించే పట్టు వస్త్రాలను పురపాలక కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నియమియమనిష్టలతో స్వామివారి పట్టుదోతి చెల్ల అమ్మవారికి పోచంపల్లి ఇక్కత్ లో ప్రత్యేకంగా రూపొందించిన శంకు చక్రాల చీరను సిద్ధం చేశారు శుక్రవారం ఈ వస్త్రాలను పరిశు శీలించడానికి యాదాద్రి ఆలయ డిఈఓ భాస్కర్ శర్మ సిబ్బందితో కలిసి పద్మశాలి మహాజన సంఘానికి చేరుకున్నారు సందర్భంగా రూపొందిస్తున్న వస్త్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశాలి మహాజన సంఘ అధ్యక్షుడు సీత శ్రీరాముల ఆధ్వర్యంలో ఆలయ సిబ్బందిని ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చ్ ఒకటి శనివారం యాదాద్రి ఆలయ బ్రహ్మోత్సవాలుప్రారంభమవుతున్న సందర్భంగా సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడి నుండి బయలుదేరి యాదాద్రి ఆలయంలో సమర్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలయ ఏఈఓ రమేష్ బాబు, కృష్ణ ,సూపర్డెంట్ నరేష్ ఉండగా పద్మశాలి మహాజన సంఘ ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి, ప్రధాన కార్యదర్శి భారతరత్నం, సహాయ కార్యదర్శి కడవేరు చంద్రమౌళి, కోశాధికారి సంఘం చంద్రయ్య, సభ్యులు కర్నాటి అంజమ్మ, గుండు పాండు, చేనేత కళాకారుడ మేకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్ లో

# బిసిల వాటా ఏది?

## కాలేల్కర్ కమీషన్ సిఫార్సులు కాంగ్రెస్ పట్టించుకోలేదు
## కెసిఆర్ హయాంలో బిసి గురుకులాలు భేష్
## బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

బిసిలకు రిజర్వేషన్ కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.నిజంగా బిసిలకు న్యాయం చేయాలని ఉంటే నారాయణపేట,కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ కి 3556 కోట్లలో బిసిలకు ఎందుకు 42శాతం వాటా కల్పించలేదని ప్రశ్నించారు. కేవలం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మెఘా కృష్ణ రెడ్డికి ఎందుకిచ్చారని నిలదీశారు. ఈ రోజు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత అధ్యక్షతన జరిగిన బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో హాజరై మాట్లాడారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో బిసిల వాటా ఎంతో తేల్చాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 బిసి గురుకులాలు ఉంటే,కెసిఆర్ గారు తెలంగాణలో 226 గురుకులాలు పెట్టి బిసి విద్యార్థులను చదివించారని గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వం కూడా పెట్టలేని సైనిక్ స్కూల్ కెసిఆర్ పెట్టించి బిసి వర్గాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను యుద్ధ ట్యాంకులు నడిపే పైలెట్లుగా ఎదిగారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిడ్డ అగసార నందిని నేషనల్ గేమ్స్ లో పథకం సాధిస్తే ముఖ్యమంత్రి రేవంత్ కనీసం ట్వీట్ కూడా చేసి శుభాకాంక్షలు చెప్పకపోవడం దేనికి సంకేతమన్నారు. కాకా కాలేల్కర్ కమీషన్ సిఫార్సులు కాంగ్రెస్ అమలు చేయలేదన్నారు.బిపి మండల్ ఉద్యమాన్ని కూడా కాంగ్రెస్ పట్టించుకోలేదన్నారు. చివరికి విపి సింగ్ ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు.అదే విధంగా ఎన్టీ రామారావు ప్రభుత్వంలో బిసిలకు న్యాయం జరిగిందన్నారు.మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 16,340 ప్రకారం బిసిలకు ప్రత్యేక హక్కులు కల్పించారని తెలిపారు. కల్వకుంట్ల కవిత బిసి కాకపోతే బిసిల గురించి మాట్లాడొద్దా అని ప్రశ్నించారు.విపి సింగ్, ఎన్టి రామారావు బిసిలు కాదని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ బిసి సమాజం అంతా కవితక్క వెంట నడవాలని పిలుపునిచ్చారు.ఎన్ని సమస్యలు ఎదురైనా గుండె ధైర్యంతో కొట్లాడుతున్నారని కొనియాడారు.


## కమిషనర్ సారు హోర్డింగులు

# కనిపించడం లేదా....!

### -అనుమతులు నిలిపివేసి ఏడాది గడుస్తున్న చర్యలు శూన్యం
### హైవేల పక్కన ఉన్న ప్లెక్సీలను చూస్తూ వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు

శామీర్ పేట / ఫిబ్రవరి 28 ( ప్రజా కలం ప్రతినిధి )

కమిషనర్ సారు హోర్డింగులు కనిపించడం లేదా అని పలువురు చర్చించుకుంటున్నారు . తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ హెూర్డింగులు




పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటికి సరైన అనుమతులు లేకున్నా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుండడంతో వివిధ పార్టీలకు, వ్యాపార సంస్థలకు సంబంధించిన హెూర్డింగులు డాబాలపైన, రోడ్ల పక్కన దర్శనం ఇస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న హెూర్డింగుల వలన వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని.. వెంటనే వాటిని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**మున్సిపల్ ఆధాయానికి గండి**

తుముకుంట మునిసిపల్ పరిధిలో అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై అధికారుల అండదండలు ఉండడం వల్లే మున్సిపాల్ ఆధాయానికి గండి కొడుతున్నాయని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. తూముకుంట మునిసిపల్ పరిధిలోని రాజీవ్ రహదారికి ఆనుకుని అనేక చోట్ల పుట్ట గొడుగుల్ల వెలసిన హోర్డింగ్ లతో ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. గత ఏడాది కాలంగా కొత్తవాటికి అనుమతులు ఇవ్వకుండా, రెన్యూవల్ చేయకుండా ఉత్తర్వుకు వచ్చాయి. దీంతో అనుమతులు పొందిన వారు రెన్యూవల్ కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. కొత్తవాటిని నిర్మించవద్దని, పాతవాటిని వినియోగించవద్దని ఆదేశాలున్నా అక్రమ హోర్డింగ్ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. పాతవి ఆగిన దాఖలాలు కూడా లేకుండా పోయింది.ఇదే అదునుగా భావించిన అధికారులు అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పుడికైనా అక్రమ హోర్డింగ్ లపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.




# ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలక పాత్ర

### - నేను కూడా సైన్స్ విద్యార్థినే..
### - నూతన ఆవిష్కరణలకు భారత్ హబ్

హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జాతీయ సైన్స్ డే సందర్భంగా విజ్ఞాన వైభవ్ - 2025లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ , ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ.. నేను కూడా సైన్స్ విద్యార్థినే.. కొంత కాలం సైన్స్ అధ్యాపకుడిగా కూడా పని చేశానని వివరించారు. సర్ సీవీ రామన్ ఫిబ్రవరిలో 28న రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్నారని చెప్పారు. నోబెల్ గ్రహీత రామన్ గౌరవార్థం ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవరంగా జరుపుకుంటున్నామని రాజ్ నాథ్ స్పష్టం చేశారు.

ఇంతటి విద్యార్థి సందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించడం చాలా సంతోషంగా ఉందని రాజ్ నాథ్ తెలిపారు. మానవ పరిణామన్ని, సైన్స్ అభివృద్ధిని విద్యార్థులు అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. ఇన్నోవేషన్, దేశ ప్రగతిలో విద్యార్థులదే కీలక పాత్ర అన్నారు. కొత్త ఆవిష్కరణలకు విద్యార్థులు అలవాటుపడాలని కేంద్రమంత్రి తెలిపారు. రక్షణరంగంలోనూ సాంకేతికత అనేక మార్పులు తెస్తోందని చెప్పారు. వ్యవసాయంతో పాటు అన్ని రంగాల్లో సైన్స్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నూతన ఆవిష్కరణలు, పరిశోధనకు విద్యార్థులు ముందుండాలని వెల్లడించారు.

ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలు ఉండాలని ఆకాంక్షించారు.సైన్స్ వల్ల కలుగుతున్న ప్రయోజనాలను విద్యార్థులు గమనించాలని వివరించారు. నూతన ఆవిష్కరణలకు భారత్ హబ్ గా రూపొందుతోందని రక్షణమంత్రి తెలిపారు.

# దేశ రక్షణ బాధ్యత యువతీయువకుల పైనే ఉంది: సీఎం రేవంత్







హైదరాబాద్, ఫిబ్రవరి 28 (ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో విజ్ఞాన వైభవ్- 2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఈ సైన్స్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు దేశరక్షణ పట్ల అవగాహన కలుగుతుందన్నారు. దేశరక్షణ బాధ్యత యువతీయువకులపైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశరక్షణలో హైదరాబాద్ దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోందని సీఎం వెల్లడించారు. బీడీఎల్, హెచ్ఏఎల్, మిధాని వంటి వంటి కీలక సంస్థలు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం యువత ఐటీ ఉద్యోగాలవైపే మొగ్గు చూపుతోందని ముఖ్యమంత్రి సంప్రదాయ ఇంజినీరింగ్ విద్యపై కూడా విద్యార్థులకు అవగాహన పెంచాలని సూచించారు. జాతీయ సైన్స్ డే సందర్భంగా డీఆర్ డీఓ విజ్ఞాన వైభవ్ ప్రదర్శనలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ హాజరయ్యారు.











Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీల ఆడిట్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 28 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మండలంలోని 20 గ్రామ సంఘాల ఆర్థిక



లావాదేవీలను ఆడిట్ చేసినట్లు ఐకెపి ఎపిఎం ప్రసన్న రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాల ఆర్థిక లావాదేవీలకు సంబంధించి సెర్ప్ అంతర్గత ఆడిట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు నిర్వహించిన లావాదేవీలను సిబిఓ ఆడిటర్స్ కుమార్, సంగమేశ్వర్ పరిశీలించా రన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బందితో పాటు మహిళా సంఘాల అధ్యక్షులు, వివోఏలు, అకౌంటెంట్ మహేష్ పాల్గొన్నారు.

# విద్యార్థుల్లోని ప్రతిభను సైన్స్ ఫెయిర్ వెలికితీస్తుంది...

## - మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపల్ ఆల్తమస్ జహంగీర్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 28 ప్రజా కలం ప్రతినిధి : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపల్ ఆల్తమస్ జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు పరిశోధనల్లో కూడా ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు సైన్స్ ఫెయిర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు కేవలం చదివే కాకుండా భాహ్య ప్రపంచంలో జరిగే ప్రతి విషయంపై




అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఇటీవలే అన్ని తరగతుల విద్యార్థులను విజ్ఞాన విహారయాత్రలకు తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సైన్స్ ఫెయిర్ లో ఆయా తరగతుల విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ ఫెయిర్ లో భాగంగా తాము ఏర్పాటు చేసిన ప్రదర్శనల గురించి అనర్గళంగా వివరించడంతో ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడివి లింగాలలో బిఎన్ఆర్ కేఎస్ సభ్యత్వ నమోదు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 28 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అడివిలింగాల గ్రామంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు మండల కమిటీ అధ్యక్షులు మర్లు సాయిబాబా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలంలోని నిజమైన భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. మండలంలో ఎంతమంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారో వారందరికీ ఈ సభ్యత్వం వస్తుందన్నారు. దీనివల్ల భవన నిర్మాణ కార్మిక లేబర్ కార్డులు ఎన్నున్నాయో తెలుస్తాయన్నారు. కార్డులు ఉంటేనే నిజమైన కార్మికులుగా గుర్తించబడతా యన్నారు. పనిచేసే వారికే లేబర్ కార్డు,సభ్యత్వం, సంఘంలో పదవి ఇవ్వాలని సంఘ సభ్యులు నిర్ణయించారన్నారు. గుర్తింపు పొందిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షలు, సాధారణంగా మరణిస్తే రూ. 5 లక్షలు, పెండ్లి కానుక డెలివరీ కి రూ. 1, లక్ష, 55 సంవత్సరాలు నిండిన కార్మికునికి 5,000 రూపాయల పింఛన్. ఆన్లైన్ సభ్యత్వం జీవితకాలం కొనసాగేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే లేబర్ కార్డు ఎంపిక పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సంఘ సభ్యులు మండిపడ్డారు. బోగస్ కార్డులు చేపిచ్చే వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడివి లింగాల గ్రామ నిజమైన భవన నిర్మాణ కార్మికులు వడ్డే రాజేందర్, పందింటి సాయిలు, మార్గం రవీందర్, పిట్ల సంగమేశ్వర్, మార్గం పోచయ్య, ఎరుకల ప్రకాష్, వడ్డే రమేష్, సెంట్రింగ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ ను కలిసిన మర్కంటి వరలక్ష్మి కనకయ్య



గజ్వేల్:28 ఫిబ్రవరి ( ప్రజా కలం ప్రతినిధి ) గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్,లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య , ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి తో కలిసి శుక్రవారం ఎర్రవల్లిలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మర్కంటి కనకయ్య మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి కోసం కేసీఆర్ ఎన్నో నిధులు కేటాయించారని, వారి హయాంలో గజ్వేల్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, అన్నారు, అలాగే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రాజకీయాల గురించి చర్చించారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని, ముదిరాజులు రాజకీయంగా ఎదగాలని,కెసిఆర్ తెలిపారని అన్నారు.అన్ని విధాల అండగా ఉంటాను అని భరోసా ఇచ్చారని అన్నారు



# మండల పరిధిలోని వివిధ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

సిద్ధిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 28.

రాయపోల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామసాగర్ పాఠశాలలో ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు సైన్స్ పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు హృదయాన్ని, ఊపిరితిత్తులను, మూత్రపిండాల చిత్రాలకు మెంతులతో చిత్రలను అందంగా పెంచారు. ప్రతిరోజు పొద్దున లేచి నుండి మొదలుకొని రాత్రి పడుకునే వరకు సైన్స్ లేనిదే జీవితంలో ప్రయాణం సాగడం కష్టంగా మారింది అని ఆయన అన్నారు. అనంతరం వివిధ రంగాలలో ఉత్తమ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోళ్ళతో, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సైన్సు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిఆర్పి లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చికెన్ కోసం ఎగబడిన ప్రజలు:



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

బర్డ్ ఫ్లూ నేపథ్యంలో చికెన్ అమ్మకాలు తగ్గడంతో చికెన్ అమ్మకందారులు జిల్లాలో రోజుకో చోట చికెన్ మేళాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ నగరంలోని బోధన్ బస్టాండ్ సమీపంలో శుక్రవారం మేళా ఏర్పాటు చేశారు. ఉచిత చికెన్ పదార్థాల కోసం భారీగా జనం తరలివచ్చారు. చికెన్ సెంటర్ యజమానులు మాట్లాడుతూ.. కొన్ని చోట్ల బర్డ్ ఫ్లూ అంటూ వచ్చిన వార్తలు వాస్తవమేనని.. కానీ మన జిల్లాలో లేదని స్పష్టం చేశారు.

# గురుపూర్ణ పురస్కారానికి ప్రేమ్ లాల్ ఎంపిక :



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

నిజామాబాద్ కు చెందిన రచయిత ప్రేమ్ లాల్ గురుపూర్ణ పురస్కారానికి ఎంపికైనట్లు కన్వీనర్ అశోక్ తెలిపారు. విద్య రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా మదర్ థెరిసా ట్రస్ట్ వారు అచీవర్స్ ఆర్గనైజషన్ అవార్డు అందజేస్తున్నట్లు కన్వీనర్ అశోక్ రెడ్డి తెలిపారు. అవార్డుకి ఎంపిక రావడం పట్ల రచయిత ప్రేమ్ లాల్ సంతోషం వ్యక్తం చేశారు. సామాజిక రచయితల సంఘం ద్వారా ఎంతో మంది యువ రచయితలను, కవులను ప్రోత్సహిస్తున్నానని తెలిపరు.



# తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ శుక్రవారం నగరంలో పలు చోట్ల తనిఖీలు నిర్వహించారు. వాటర్ సప్లై టాస్క్ ఫోర్స్ టీం చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా రాబోయే వేసవిని పురస్కరించుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా చేపడుతున్న చర్యల్లో భాగంగా పైపులైన్ల లీకేజీని అరికట్టే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

# బోనమెత్తిన తిమ్మాపూర్

## - ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు ఘనంగా బోనాలు....

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 28 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రామస్తులు బోనాల పండుగను ఘనంగా నిర్వహించినట్లు గ్రామ మాజీ సర్పంచ్ మామిడి అరవింద్ కుమార్ పటేల్ తెలిపారు. ప్రతి సంవత్సరం శివరాత్రి తర్వాత బోనాలు, రథోత్సవం, కుస్తీ



పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఇంటి కొక్క బోనం చొప్పున తయారు చేసుకుని, నూతన వస్త్రాలు ధరించి, నెత్తిన బోనాలతో గ్రామ శివారులోని ముత్యాల పోచమ్మ, నల్ల పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల వరకు భజా భజంత్రీలతో,యువకుల నృత్యాలతో ఊరేగింపు బయలుదేరి వెళ్లారు. అనంతరం ఆయా దేవతల ఆలయాల చుట్టూ ఐదు మార్లు ప్రదక్షిణలు చేసి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. పిల్ల పాపలను చల్లగా చూడాలని , పాడి పంటలు మంచిగా పండాలని, అమ్మవార్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మామిడి రవి, గంగారాం, సాయిబాబా, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అడివి లింగాలలో రసవత్త రంగా సాగిన కుస్తీ పోటీలు...

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 28 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని అడివి లింగాల గ్రామంలో బ్రహ్మ దేవుని జాతర ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. కొబ్బరికాయ కుస్తీ నుండి



మొదలుకొని వేయి రూపాయల చొప్పున 3 కుస్తీల వరకు నిర్వహించిన పోటీలు చూపరులను ఆకట్టుకు న్నాయి. ఇందులో ఒకరికి ఒకరు ఏమాత్రం తీసిపోం అన్నట్టుగా మల్ల యోధులు పోటీపడ్డారు. విజేతలకు గ్రామ పెద్దలు వెయ్యి రూపాయలు చొప్పున ముగ్గురుకి నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ ఓ సి అందజేత

కూకట్ పల్లి, ఫిబ్రవరి 28, ప్రజా కలం ప్రతినిధి:

శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పోల శంకర్ కూతురు మనస్విని (20) తకాయసు



ఆర్థరైటిస్ వ్యాధితో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. శంకర్ కూకట్ పల్లి లోని జీవీఆర్ కార్యాలయం లో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయడం జరిగింది. వారికి రెండో దఫా రెండు లక్షల రూపాయల ఎల్ ఓ సి మంజూరు అయ్యింది.(వారికి ఇంతకు ముందు 29 అక్టోబర్ 2024 రోజున రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి అందజేయడం జరిగింది) ఆ ఎల్ ఓ సి లెటర్ ను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్ మరియు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు గార్ల చేతుల మీదుగా మనస్విని తల్లి శకుంతల గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్ మరియు జీవీఆర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# డిజె సౌండ్ ఎఫెక్ట్ తో వృద్ధురాలి మృతి

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజా కలం)

డిజె సౌండ్ ఓ వృద్ధురాలి ప్రాణాలను బలిగొంది. ఈ విషాద ఘటన



నిజామాబాద్ నగరంలోని కంటేశ్వర బైపాస్ రోడ్ జరిగింది. కలెక్టరేట్ వెళ్లే రహదారిలో నివాసముండే కె. భారతమ్మ (70) గురువారం రాత్రి తన ఇంటి సమీపంలో ఓ వేడుక జరుగుతుంటే చూడడానికి వెళ్లింది. అయితే అక్కడ DJ సౌండ్కు ఆమె అక్కడే కుప్పకూలగా హుటాహుటినా ఆమెను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందిందని కుటుంబ సభ్యులు తెలిపారు.